VISALAANDHRA VIJAYAWADA Phone No. 276

1 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డ్ నెం A 193

విశాలాంధ్ర

సంపుటి 7 * విజయవాడ గురువారం వైత్రం 13-1880 [ఏప్రిల్ 3-1958] * సంచిక 13

హంగరీకి క్రుశ్చేవ్ పయనం

మాస్కో, ఏప్రిల్ 2

సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్ నేడు హంగరీకి రాజధాని బుడాపెస్టుకు ప్రయాణమయ్యారు. కొత్తపదవిని స్వీకరించినతర్వాత విదేశాలకు ఆయన బయలుదేరడం ఇదే ప్రథమం.

గోపాలరెడ్డిగారి ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

కేంద్రంలో ఆర్థిక వ్యవహారాలమంత్రిగా నియమితులైన బెజవాడ గోపాలరెడ్డిగారు నేడు పదవీ ప్రమాణాన్ని స్వీకరించారు. ఆయనతోపాటు హుసేన్ అహ్మద్ ఇబ్రహీంకూడా పదవీ ప్రమాణం స్వీకరించారు.

లెజిస్లేటివ్ కౌన్సిలు ఎన్నికలకు ప్రత్యక్ష ఓటింగు

పోస్టల్ బ్యాలెట్ పనికిరాదని ఎన్నికల కమిషన్ ఉత్తర్వు

ప్రతితాలూకా కేంద్రంలోను పోలింగ్ స్టేషను నెలకొల్పాలని సూచన

('విశాలాంధ్ర' విలేఖరి)

హైదరాబాద్, ఏప్రిల్ 2

లెజిస్లేటివ్ కౌన్సిలుకు పట్టభద్రుడుపాధ్యాయ నియోజకవర్గాల ఓటర్లు తమ ఓట్లను వ్యక్తిగతంగా స్వయంగా వేయవలసిందే కాని, పోస్టుద్వారా ఓటుచేయ వీలులేదని ఎన్నికల కమిషన్ వారు రాష్ట్ర ప్రధాన ఎన్నికలఅధికారికి తెలియపరిచారు.

పోస్టల్ బాలెట్‌కి అనుమతించవలసిందని రాష్ట్ర ప్రభుత్వము, రాష్ట్ర ఎన్నికల అధికారి చేసిన విజ్ఞప్తిని తిరస్కరించారు.

ప్రతి తాలూకా కేంద్రంలోనూ ఒక పోలింగు స్టేషను వుంటుంది. పట్టభద్రుడుపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు ఆక్కడికి స్వయంగా వచ్చి ఓటు చేయవలసి వుంటుంది. వీనివల్లనే రహస్య ఓటింగు సాధ్యపడుతుంది.

కానీనాడు కొందరు తమపట్టుకు బడిని వినిపించగించి పోట్లవర్గనుంచి ఓట్లు తీసుకొని తామే రిటర్నింగు ఆఫీసరుకు పంపే అవకాశంవుంది.

అందువని పోస్టల్ బాలెట్ పనికిరావని, ప్రత్యక్షంగా స్వయంగా ఓటుచేసే విధానం అనులుజంపాలనీ ఆ రెండు నియోజకవర్గాల ఓటర్లు, ప్రతిపక్షాలవారు ఆందోళన చేస్తూ వచ్చారు. కానిరాష్ట్రప్రభుత్వందాన్ని ఖాతరు చేయలేదు. ఇప్పుడు ఎన్నికల కమిషన్ వారు రాష్ట్ర ప్రభుత్వ సైఖరిని తిరస్కరించి ఓట్లను ఆభిమతాని కినుగుణంగా ప్రత్యక్ష ఓటింగుకు అనుమతించారు.

ప్రయివేట్ రంగంలోనిబొగ్గుగనులకు ఉక్కు, సిమెంటు సరఫరా

ప్రణాళిక సంఘం వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

వ్యక్తుల క్రిందనున్న బొగ్గుగనుల కన్నా, ప్రభుత్వ బొగ్గు గనుల కే ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలని ఇనుము - ఉక్కు కంట్రోలర్‌కి కామెట్టి ఆదేశాలూ యివ్వలేదనిప్రణాళికా సంఘంవారు నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఇటీవల ప్రణాళికాసంఘం ఇచ్చిన అంచనాల వల్లనే ఇనుము-బొగ్గు సప్లయిల విషయమై వ్యక్తిగత రంగంలోని బొగ్గు గనుల్ని అలక్ష్యం చేస్తున్నారని యిటీవల భారత గనుల సమాఖ్య 45 వ వార్షిక సమావేశంలో గనుల సమాఖ్య అధ్యక్షులు ఆరోపించారు. దీనిపై ప్రణాళికాసంఘం తన అభిప్రాయాన్ని వైవిధ్యంగా తెలిపింది.

గనుల సమాఖ్య అధ్యక్షులు వెలిబుచ్చినఅభిప్రాయాలు సరైనవికావని ఇనుము - బొగ్గు కంట్రోలర్‌కి అటువంటి ఆదేశాలే యివ్వలేదని, ప్రణాళికా చట్రంలోని వ్యక్తిగత, ప్రభుత్వరంగాలలో బొగ్గు ప్రధాన పాత్ర వహిస్తోందని,అటువంటప్పుడు రెండురంగాలకీ ఉక్కూ, సిమెంటు కర్మాగారాలు సప్లయిచేసేటప్పుడు ఒకే విధమైన ప్రాధాన్యత నివ్వాలని ప్రణాళికాసంఘం ఉద్దేశమనికూడా ప్రణాళికాసంఘం చేసిన ప్రతికా ప్రకటనలో వుంది.

నేడే బొంబాయి మేయరు ఎన్నిక

బొంబాయి, ఏప్రిల్ 2

రేపు మధ్యాహ్నం బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్ హాలులో మేయరు ఎన్నిక జరుగుతుంది.

సంయుక్త మహారాష్ట్ర సమితి తరఫునుంచి కమ్యూనిస్టు నాయకుడు శ్రీ మిరాజ్‌కర్, కాంగ్రెసు ఆభ్యర్థి శ్రీ ఎ. బి. వక్లేకర్ పోటీచేస్తున్నారు.

కార్పొరేషన్ స్థానాలు మొత్తం 131 లోనూ సమితి బలం 72. అందుకని శ్రీ మిరాజ్‌కర్ ఎన్నిక ఖాయం.

వివిధ ప్రాజెక్టుల ఆయకట్టులు

పరిశీలనకు శ్రీ ఎం. టి. రాజుగారి నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 1

ఇంతవరకూ పూర్తి అయిన వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టులక్రింద ఆయకట్టులను పెంచాందించే పథకాలను తయారు చేయడం, వాటిని అమలు జరపడం పనులను శ్రీ ఎం. టి. రాజు గారికి ఆంధ్ర ప్రభుత్వం అప్పగించింది.

ఇదివరకు రెవెన్యూశాఖ కార్యదర్శిగావుండే వీరిని ప్రభుత్వం ఇటీవలనే రెవెన్యూబోర్డు సభ్యునిగా నియమించింది. (వి. వి.)

ఉస్మానియా యూనివర్సిటీ బిల్లు

ఆంధ్ర గెజెట్‌లో ప్రకటన

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాద్, ఏప్రిల్ 2

ఉస్మానియాయూనివర్సిటీ బిల్లును నేడు ఆంధ్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణకోసం గెజెట్‌లో ప్రకటించింది.

ఈ బిల్లు ప్రకారం యూనివర్సిటీ చాన్సలరైన గవర్నరు వైస్-చాన్సలర్‌ను నియమిస్తారు. ముగ్గురు గల ఒక కమిటీ ముగ్గురికి తక్కువ కాకుండా వైస్‌చాన్సలరు పదవికి పేర్లను సూచిస్తారు. గవర్నరు ఆ పేర్లలో ఒకరిని చాన్సలర్‌గా నియమిస్తారు.

ఈ ముగ్గురుగల కమిటీలో ఇద్దరని సిండికేటు ఎన్నుకొంటుంది. అలా ఎన్నిక అయేవారికి యూనివర్సిటీతో కాని కాలేజీలతో కాని ఇతర విద్యా సంస్థలతో కానిసంబంధం వుండరాదు. మూడవవారిని ఛాన్సలరునియమిస్తారు.

ఈ కమిటీ పేర్కొన్న పేర్లలో ఒక్కరేమీకూడా ఛాన్సలరుకు నచ్చకపోతే కొత్తపేర్లను సూచించవలసిందని కోరుతారు.

ఈ బిల్లుప్రకారం గవర్నరు యూనివర్సిటీ ఛాన్సలరుగాను, ముఖ్యమంత్రి ప్రోఛాన్సలరుగాను వుంటారు. ప్రస్తుత యూనివర్సిటీ కౌన్సిల్ సిండికేట్‌గా పనిచేస్తుంది. కాబట్టి వైస్‌చాన్సలర్ల పేర్లు సూచించే కమిటీకి వారే ఇద్దర్ని ఎన్నుకుంటారు.

ఈ బిల్లు చట్టరూపంలోకి వస్తే ప్రస్తుత యూనివర్సిటీ స్వరూపమే మారిపోగలదని బిల్లు ఆశయాలలో పేర్కొన్నారు.

నిజానవాబు 1947 డిసెంబరులో జారిచేసినఫర్మానాప్రకారంప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహణ సాగుతోంది.

ఈ ఫర్మానాను అనేక విధాలుగా కాలదోషం పట్టింది. ఈ ఫర్మానా స్థానే ఒక చట్టాన్ని తేవాలని యూనివర్సిటీవారు, ప్రజలు, శాసనసభ్యులు పదేపదే కోరుతూ వచ్చారు.

పూర్వ హైదరాబాదు ప్రభుత్వం 1956 లో ఒకబిల్లును తియారు చేసింది. కాని రాష్ట్రాలపునర్విభజన మూలంగా దానికి చట్టరూపం కల్పించలేదు.

1957 నవంబరులో ప్రభుత్వం ఒక కమిటీని నియమించి ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహణకు తగినసూచనలు చేయవలసిందిగా ప్రభుత్వం కోరింది.

ఆ కమిటీవారు చేసిన ప్రధాన సూచనలివి :

1. గవర్నరు ఛాన్సలరుగాను ముఖ్యమంత్రి ప్రోఛాన్సలరుగాను వుండాలి.

2. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలరు నియామకం విషయంలో ఢిల్లీ యూనివర్సిటీ అనుసరిస్తున్న పద్ధతిని కొద్ది సవరణలతో స్వీకరించాలి.

3. సెనేట్‌లో విద్యావేత్తలకు, శాసనసభ్యులకు అధికతర ప్రాతినిధ్యం ఇస్తూ స్థానిక సంస్థలకు, హరిజనులకు, గిరిజనులకు ఇతరులకు కూడా ప్రాతినిధ్యం కల్పిస్తూ సెనేట్‌ను విస్తృతం చేయాలి.

4. విద్యావేత్తలకు ఇతోధిక ప్రాతినిధ్యం కల్పిస్తూ సిండికేటు, ఆకడమిక్ కౌన్సిళ్లను కూడా విస్తృతం చేయాలి.

5. వైస్‌ఛాన్సలరు, సెనేటు, సిండికేటు, ఆకడమిక్ కౌన్సిలు సభ్యుల పదవీ పరిమితి ఆయిదు సంవత్సరాలుండాలి.

6. నీడరుషిప్‌లూ ఆసైషిప్‌లూ ఉపాధ్యాయుల నియామకం విషయంలో వారిని ఎంచడానికి ఒక కమిటీని నియమించాలి. పాలనా లెక్కలు, ఆదాయవ్యయం అంచనాలు వగైరాలను పరిశీలించి యూనివర్సిటీఆర్థికవ్యవహారాలోసిండికేటుకు సలహా ఇవ్వడంకోసం ఒక ఆర్థిక కమిటీని నియమించాలి.

ఈ వైవిధ్యాలను ఆరులుచర పడంకోసం ఈ బిల్లును రూపొందించారు.

భారత కమ్యూనిస్టుపార్టీ నూతన నిబంధనావళి

అమృతసర్ మహాసభ ప్రాముఖ్యంపై పి.బి.ఐ. విలేఖరి భోగట్టా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

శాంతియుత మార్గాలద్వారా సంపూర్ణ ప్రజాస్వామ్యాన్ని సోషలిజాన్ని సాధించడంకోసం దృఢదీక్షను పూనుతూ నూత్న నిబంధనావళిని ఆమోదించడంకోసం భారత కమ్యూనిస్టుపార్టీ అయిదవ మహాసభ అమృతసర్‌లో ఏప్రిల్ ఆరన తేదీనుంచి ప్రారంభమౌతున్నది.

మహాసభ సన్నాహాలను గురించీ, నిబంధనావళి మార్పులను గురించీ పి. టి. ఐ. విలేఖరి ఢిల్లీ నుంచి ఇలా తెల్పుతున్నాడు :

కేంద్ర కమిటీవారు దీర్ఘ చర్చలు సాగించినమీదట సోషలిజం సాధనకు శాంతియుత మార్గాలనే అవలంబించాలన్న ఈసూత్రాన్ని నిబంధనావళిలో పొందుపరచడానికి నిశ్చయించారు. ఈ నిబంధనావళిని మహాసభ ఆమోదించడం తథ్యం. అందువల్ల సోషలిజంసాధనకు శాంతియుతప్రజాస్వామ్య మార్గాలను చేపట్టాలని నిబంధనావళిలోనే పొందు పరచడానికి ప్రపంచంలోకల్లా భారత కమ్యూనిస్టు పార్టీయే మొదటిది. కొన్ని ఇతర దేశాల కమ్యూనిస్టుపార్టీలు కూడా ఈ విషయాన్నే ముక్తకంఠంతో ప్రకటించాయి కాని అందుకనువుగా పార్టీ నిబంధనావళిని మార్చలేదు.

"హార్డ్‌మెంటులో అధికస్థానాలను సాధించడం ద్వారానూ, ప్రజాభిప్రాయాన్ని సమీకరించడం ద్వారానూ అభ్యుదయ నిరోధకశక్తుల ఆటలు కట్టించడంద్వారానూ పార్లమెంటు ప్రజాభీష్టసిద్ధికి ఒక సాధనంగా మారుతుంది. అప్పుడు ఆర్థిక, సాంఘిక రాజ్యాంగ స్వరూపాలలో మూల మట్టమైన మార్పులను కొనిరావడం వీలుపడుతుంది." అని నిబంధనావళి ముసాయిదాలోవుంది.

ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా వచ్చినమార్పులవల్లనైతేనేమి, మొన్నటి ఎన్నికల్లో ఒకరాష్ట్రంలో కమ్యూనిస్టుపార్టీ అధికారంలోకి రావడం వల్లనైతేనేమి కమ్యూనిస్టుపార్టీలో ఈ కొత్త దృక్పథం వీర్యపడింది.

ఈ కొత్త నిబంధనావళి దృష్ట్యా కొత్త కోణంనుంచి వారంరోజుల పాటు పార్టీ ప్రత్యేక మహాసభలో రాజకీయ చర్చలు జరుగుతాయి. కాంగ్రెసు మున్నగు ఇతర పార్టీల పట్ల కమ్యూనిస్టు పార్టీ అనుసరించవలసిన దృక్పథాన్నికూడా స్పష్టంగా విపులంగా నిర్వచిస్తారు.

అమృతసర్‌కి 20 మైళ్ళ దూరాన గల ఫ్రిత్‌నగర్‌లో ఏప్రిల్ 4 నుంచి 14 వరకు కేంద్ర కమిటీ సమావేశమవుతుంది. ఈ సమావేశంలో ముసాయిదా తీర్మానాలను పరిశీలిస్తారు. రాజకీయ పరిస్థితిమీద ఒకటి, నిర్మాణ వ్యవహారాలమీద ఒకటి తీర్మానాలుంటాయి. పార్టీ నిర్మాణంలో కొత్త నిబంధనావళి ప్రకారం వచ్చే మార్పులపైనా, కేంద్ర కమిటీ సమర్పించే నివేదికపైనా చర్చలు జరుగుతాయి.

కొత్త నిబంధనావళి ప్రకారం, 9 మంది సభ్యులుగల పొలిట్‌బ్యూరో, 39 మందిగల కేంద్రకమిటీ ఇకముందు వుండవు. వాటిస్థానే 25 మందికి మించని కేంద్ర కార్యవర్గం, 101 మంది కన్నా మించుగల జాతీయ సమితి వుంటాయి. డైనందిన కార్యక్రమ నిర్వహణకు 6 లేక 8 మందితో ఒక సెక్రెటేరియట్ వుంటుంది.

విదేశాలనుంచి వచ్చే సాహార్ద ప్రతినిధులకు భారత ప్రభుత్వం విశాల నివ్వడంలేదని కేంద్రకమిటీ సభ్యులాకరు చెప్పారు. ఇప్పుడు మహాసభకు ఫ్రాన్సునుంచి ఒకరు, నేపాల్ నుంచి అయిదుగురు మాత్రమే వస్తున్నారు.

జాతీయాదాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

1948-49 నాటి ధరలు ప్రాతిపదికగా భారతదేశంలోని జాతీయాదాయం 1955-56 లో రు. 10,480 కోట్లు; 1956-57 లో రు. 11,010 కోట్లు వుంది. భారత ప్రభుత్వ గణాంక సంస్థవారు జాతీయాదాయంపై వెలువరించే సాంవత్సరిక పత్రిక ఐదవ సంచికలో సైనియాయాలన్నీ వున్నాయి.

అలాగే 1948-49 నాటి ధరల్ని ప్రాతిపదికగా చేసుకుంటే భారత దేశంలో తలపరి ఆదాయం ఈ క్రింది విధంగా వుంది :

1954 - 55 రు. 271.0 లు
1955 - 56 రు. 278.6 లు
1956 - 57 రు. 284.0 లు

ప్రథమ పంచవర్ష ప్రణాళికాలంలో అంటే 1951 - 52 నుంచి 1955-56 వాటికి, జాతీయాదాయం 18.4 శాతం పెరిగింది. ఈ సభ్యాన్నే పై లెక్కలు ధృవపర్చుతున్నాయి. అలాగే ద్వితీయ ప్రణాళికా ప్రథమ సంవత్సరంలో అంటే 1956-57 కాలంలో జాతీయాదాయం 5.1 శాతం పెరిగినట్లుకూడా పై లెక్కలు తెల్పుతున్నాయి.

అదే సమయంలో ప్రథమ ప్రణాళికా కాలంలో తలసరి ఆదాయం 11.1 శాతం వుంటే, ద్వితీయ ప్రణాళికా ప్రథమ సంవత్సరంలో 8.8 శాతం పెరుగుదలవుంది.

ప్రస్తుత ధరలనుబట్టి 1956-57లో జాతీయాదాయం రు11,410 కోట్లుంది.

ఆర్థికమంత్రిగా బ్రహ్మానంద రెడ్డిగారి నియామకం

సంజీవయ్యగారికి స్థానిక స్వపరిపాలన శాఖ

('విశాలాంధ్ర' విలేఖరి)

హైదరాబాద్, ఏప్రిల్ 2

ఆర్థికమంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు కేంద్రంలో ఆర్థిక వ్యవహారాల మంత్రిగా నియమితులైనందున ఆయన స్థానంలో ఆంధ్ర ఆర్థిక మంత్రిగా శాసు బ్రహ్మానందరెడ్డి గారు నియమితులయ్యారు. బ్రహ్మానంద రెడ్డిగారు వాణిజ్య పన్నుల శాఖనుకూడా చూస్తారు.

దీనివల్ల మంత్రివర్గశాఖల పంపిణీలో కొన్ని మార్పులు వచ్చాయి. ఆ మార్పు లివి :

శ్రీ సంజీవయ్య స్థానిక స్వపరిపాలన, ప్రజారోగ్యం, కార్మికశాఖలను నిర్వహిస్తారు.

శ్రీ పట్టాభి రామారావుగారు ఇప్పటి విద్యాశాఖతోపాటు సంఘ సంక్షేమ శాఖను కూడా నిర్వహిస్తారు.

కళా వెంకటరావుగారు రెవెన్యూ మంత్రిగానే వుంటారు.

మిగతా మంత్రుల శాఖలలో మార్పులు లేవు.

గోపాలరెడ్డిగారు ఢిల్లీకి వెళ్ళడానికి పూర్వం మంత్రివర్గానికి రాజీనామా ఇచ్చారు.

ఆ రాజీనామాను నేడు గవర్నరు ఆమోదించి ఆవిషయాన్ని తంతి ద్వారా ఆయనకు తెలియపరచారు.

ప్రస్తుత శాఖల విభజనలు లెజిస్లేటివ్ కౌన్సిలు వీర్పడేవరకు ఇలాగే వుంటాయి. కౌన్సిలు ఏర్పడిన తర్వాత మరొకసారి మంత్రివర్గ పునర్నిర్మాణం జరుగుతుందని తెలుస్తోంది.

కేంద్ర మంత్రిగా హఫీ మహ్మద్ ఇబ్రహీం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్ ఆర్థిక మంత్రిగా వుంటున్న శ్రీ హఫీ మహ్మద్ ఇబ్రహీం కేంద్ర జలవిద్యుచ్ఛక్తిశాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని ఢిల్లీనుండి తెలియవచ్చింది.

కేంద్ర జలవిద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖాధికారిగా ఉంటూ కొద్దిరోజుల క్రితం మంత్రిగా నియమితులైన శ్రీ ఎస్. కె. పాటిల్‌కి నేడు కేటాయించారు.

అమెరికా వాదనల బూటకత్వం: మాస్కోరేడియో విమర్శ

లండన్, ఏప్రిల్ 1

అణ్వస్త్ర పాటవ పరీక్షల విషయంలో అమెరికా ప్రభుత్వంవారు ఇంతవరకూ చేస్తూవచ్చిన వాదనల్లోని బూటకత్వం ఇప్పుడు నగ్నంగా బయటపడిందని మాస్కో రేడియో నేడు తెలిపింది. ప్రత్యేకంగా అమెరికాకు ఉద్దేశించిన ప్రసారంలో ఈ విమర్శచేశారు.

అణ్వస్త్రాల పాటవ పరీక్షలను నిలుపుదల చేయవలసిందిగా భారతదేశం కొంతకాలంగా ఆందోళన జేస్తున్న విషయం పాఠకులకు విదితమే. గత నవంబరులో ఈ విషయమై అగ్రరాజ్యాలకు పాటవ పరీక్షలను నిలుపుదల చేయవలసిందిగా ప్రధాని నెహ్రూ బహిరంగంగా విజ్ఞప్తి చేశారు.

ఆ తరువాత శ్రీ నెహ్రూ ఒక ప్రకటనచేస్తూ యీ పరీక్షలను కొన్ని సంవత్సరాలపాటైనా ఆపుదల చేయాలని ఒక ప్రతిపాదన చేశారు. దాని వలన మంచి వాతావరణం కలుగుతుందని, దాని నాధారం చేసుకొని ముందుకు సాగిపోవచ్చునని ఆయన సూచించారు.

ఈ సమస్యపై త్వరలోనే ప్రధాని నెహ్రూ ప్రకటన చేస్తారని తెలుస్తోంది.

అమెరికాపంధాలోమార్పులేదట

వాషింగ్టన్, ఏప్రిల్ 1

అణ్వస్త్ర పరీక్షలను సోవియట్ తనపట్టుకు తాను నిలిపివేయడానికి నిశ్చయించుకున్నప్పటికీ, అమెరికా తన రక్షణ పాటవాన్ని నిలబెట్టుకొనే కార్యక్రమాన్ని మానుకోదు అని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ అన్నట్లు ఇక్కడి రాజకీయ నాయకులు తెలుపుతున్నారు.

సోవియట్ ప్రకటనను గురించి తానూ, రిపబ్లికన్ పార్టీ ఇతర నాయకులూ ఐసెన్‌హోవర్‌తో చర్చించారని సెనేటు రిపబ్లికన్ పార్టీ నాయకుడు విలియమ్ నోలాండ్ పత్రికా విలేఖరులకు తెలిపారు.

ప్రపంచంలోని అన్ని దేశాలతోనూ స్నేహసంబంధాలను, ప్రపంచశాంతి ప్రతిష్టలనూ అమెరికా సదా కాంక్షిస్తున్నదని ఐసెన్‌హోవర్ తమకు చెప్పారని ఆయన అన్నారు.

"అమెరికా తన రక్షణ పాటవాన్ని నిలబెట్టుకోవడం ప్రపంచశాంతిభద్రతలకు చాల ఆవశ్యకమని, ఆ కార్యక్రమంనుండి ప్రక్కకుమళ్ళే సమస్యేలేదని ఐక్ తెలిపారా"నీ ఆయన అన్నారు.

ప్రధాని మంత్రికి కార్మికుల కోర్కెల ప్రణాళిక సమర్పణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

14 అంశాలుగల కార్మికుల కోర్కెల ప్రణాళికను నేడు దేశంలో మూడు కేంద్ర ట్రేడ్ యూనియన్ సంస్థల తరఫున ఒక ప్రతినిధివర్గం ప్రధాని నెహ్రూకు సమర్పించింది. ప్రతినిధివర్గంలో శ్రీమతి పార్వతి కృష్ణన్, కె. టి. కె. తంగమణి, ఆంధ్రుని పిళ్ళై, ఆర్. పి ప్రధాన్ వున్నారు.

ఎర్నాకులం, ఏప్రిల్ 1

కొచ్చిన్‌లో కొత్త ఓడరేవు నిర్మాణం కోసం కొచ్చిన్‌లో సెలలోల్నాలని వచ్చే సెలలో ప్రధాని నెహ్రూ ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నుగొత్తి కోరవలసిందిగా కేరళ ప్రజలకు ఆర్థికమంత్రి శ్రీ అన్యతిమోనన్ విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రప్రభుత్వం ఈవిషయంలో కొంతకాలంగా పాటుపడుతున్నదని కేంద్రంనైన ఒత్తిడి తెస్తున్నదనీ అన్నారు.

మాస్కో ప్రకటనకు ఢిల్లీ హర్షం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

అణ్వస్త్ర పాటవ పరీక్షల నిలుపుదలకు సోవియట్ యూనియన్ ఏకపక్షచర్య తీసుకొన్నందుకు ఢిల్లీలో అధికార వర్గాలవారు తమ

విళంబి నామ సంవత్సర
చాంద్రమాన చైత్రశుద్ధ
చతుర్దశి 13-1
ఉత్తర భల్గుని 16-32

విశాలాంధ్ర

గురువారం 3-4-58
చైత్ర-13-1880

బస్సుల జాతీయకరణ

విజయవాడ - బందరు, విజయవాడ - గుంటూరు బస్సు రూటుల జాతీయకరణ ఏప్రిల్ ఒకటన తేదీన జరిగింది. ఆరెండు రూటులలోనూ యింతపరకు వ్యక్తుల యాజమాన్యాన నడుస్తున్న బస్సు రవాణాను ఆపుచేసి, వాటిస్థానే 'రోడ్ రవాణాకార్పొరేషన్' బస్సులు నడపటం ప్రారంభమయింది.

ఆంధ్రప్రదేశ్‌లో భాగమైన తెలంగాణాలో యిదివరకే బస్సురవాణాను రోడ్డు రవాణా శాఖ నిర్వహిస్తున్నది. రాష్ట్ర మంతటా బస్సు రవాణాను జాతీయంచేయాలని ప్రజానీకం, ప్రతిపక్షాలు కోరుతూ వచ్చాయి. మంత్రివర్గం సూత్రప్రాయంగా యిందు కంగీకరించుటతోపాటు ఈసంవత్సరానికి కృష్ణాజిల్లాలో బస్సులను జాతీయం చేయాలని నిర్ణయించింది. అందునిమిత్తం రోడ్డు రవాణాశాఖచే నిర్వహించబడుతున్న తెలంగాణా బస్సురవాణా అనంతను, స్వతంత్ర సంస్థగా రూపొందించిన 'రోడ్ రవాణా కార్పొరేషన్'కు అప్పగించింది.

తత్ఫలితంగానే విజయవాడ - బందరు, విజయవాడ - గుంటూరు రూటులలో 'రోడ్ రవాణా కార్పొరేషన్' బస్సులు తిరగడం ప్రారంభమయింది. పాత బస్సులలో పనిచేస్తున్న బస్సుకార్మికులను దాదాపు అందరినీ కార్పొరేషన్ తీసికొంది. ఈవిధంగా బస్సు జాతీయకరణ ప్రారంభమయి నందుకు ప్రజాస్వామ్యవాదులంతా సంతోషించుతారు.

ప్రారంభోత్సవాన్ని జరుపుతూ ఆంధ్ర ముఖ్యమంత్రి (శ్రీ) నీలం సంజీవరెడ్డిగారు తమ ఉపన్యాసంలో "ప్రజలకుఎక్కువ సౌకర్యాలను యిచ్చే తలంపుతోనే జాతీయం చేస్తున్నాం" అని చెప్పారు. "కాలనియమాన్ని పాటిస్తూ రద్దీనితగ్గించి, బస్సులమీద నచ్చే ఆదాయాన్ని ప్రయాణీకులకు ఇంకా సౌకర్యాలు కల్పించడంకోసమే కార్పొరేషన్ పెచ్చించగలద"ని వాగ్దానం చేశారు. కార్మికులను, సాధ్యమైనంత వరకు పాతబస్సులలో పనిచేసే వారినే తీసుకోవలసిందిగా ఆదేశాలిచ్చామని చెబుతూ, "ఈ ప్రయోగచర్యవల్ల వచ్చే వసతులనుబట్టి ఇతర జిల్లాలకుకూడా దీన్ని విస్తరింపజేస్తాం. ఈ కార్యక్రమాన్నంతా ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ నిర్వహించుతుంది. క్లీనరు దగ్గరనుంచి ప్రతివారూ ఈ జాతీయకరణను బయఃప్రదం చేయాలి" అన్నారు.

ముఖ్యమంత్రి విజ్ఞప్తి సహేతుకమైనది. జాతీయం చేసిన రూటులలో బస్సు ప్రయాణీకులకు సౌకర్యాలను సమకూర్చి బయఃప్రదంగా నిర్వహించుట ద్వారా కార్మికులు, ఉద్యోగులు ఇది రాష్ట్ర మంతటికీ విస్తరించడానికి తోడ్పడినవారౌతారు. అందువల్ల బస్సు కార్మికుల ఉద్యోగాలకు భద్రత ఏర్పడుతుంది. అంతేగాక, జాతీయకరణ వలన ప్రజానీకంలో ఉత్సాహం ఏర్పడుతుంది. బస్సు రవాణా వల్ల వచ్చే లాభాలు, వ్యక్తుల జేబులు నింపడానికిగాక, రాష్ట్రంలో ప్రయాణ సౌకర్యాలను అభివృద్ధిచేయడానికి వినియోగపడతాయి.

ఈ సందర్భంలో కొన్ని విషయాలను మంత్రివర్గదృష్టికి తేవాలనుకుంటున్నాం. వ్యాగ్దానం చేసినట్లుగా ఈ సంవత్సరంలోనే కృష్ణాజిల్లాలో బస్సు రూటులన్నిటినీ జాతీయం చేయాలి. సాధ్యమైనంత త్వరలో రాష్ట్ర మంతటికీ విస్తరింప చేయాలి. రూటులను తీసికోవడంలో కొంత పక్షపాతం జరుగుతోందనీ, మంత్రుల కభిమానులైన బస్సు యజమానుల చేతుల్లోని రూట్లను ఆలస్యంగానైనా, నష్టపరిహారం చెల్లించి జాతీయకరణ యెడల ప్రజానీకంలో ఉత్సాహం ఏర్పడుతుంది. బస్సు రవాణాను జాతీయంచేయడంలో ఎంతగానో తోడ్పడిన బస్సు కార్మికులు, ఉద్యోగులు ఈ విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ఉండేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది.

అణ్వాస్త్రాలకు అనుకూలంగా అమెరికా తప్పుడు వాదనలు

సుప్రీం సోవియట్ సమావేశంలో ఆండ్రీ గ్రోమికో నిశిత విమర్శ

మాస్కో, ఏప్రిల్ 1

అణ్వాయుధ పాటవ పరీక్షలను మానివేయడానికి సోవియట్ ప్రభుత్వం నిశ్చయించుకొన్నదని గ్రోమికో నిన్ననుసుప్రీంసోవియట్ సమావేశంలో ప్రకటిస్తూ, "దురదృష్టవశాత్తు, ప్రస్తుతానికి ఒక్క సోవియటు మాత్రమే ఇక నేమాత్రమూ ఆలస్యం లేకుండా అణ్వస్త్ర పాటవపరీక్షలను నిలిపివేయాలన్న ఒడంబడికిపై సంతకం చేయడానికి సిద్ధంగా ఉంద"ని అన్నారు. (గ్రోమికో ఉపన్యాసంలోని ఈ భాగాలు విశాలాంధ్ర కార్యాలయానికి నిన్న అందలేదు—సం.)

గ్రోమికో ఇంకా ఈ దిగువ విషయాలు తెలిపారు:

ఈ నిలుపుదల నిర్ణయం అణ్వాయుధాలకూ, హైడ్రోజన్ ఆయుధాలకూ కూడా వర్తిస్తుంది.

అణ్వస్త్రాల పాటవ పరీక్షలను నిలిపివేసినంతమాత్రాన అణు యుద్ధ ప్రమాదం తొలగిపోతుందని కాదు.

ప్రధాన లక్ష్యం

అందుచేతనే, పాటవ పరీక్షలను వెంటనే నిషేధించాలని అనడంతో పాటు, అన్ని రకాల అణు, హైడ్రోజన్ ఆయుధాలను పూర్తిగా నిషేధించాలనీ,ఇప్పటికున్న ఈ ఆయుధాల నిలవలను పూర్తిగా ధ్వంసం చేయాలనీ, ఈ ఆయుధాలఉత్పత్తినిపూర్తిగా ఆపివేయాలనీ లక్కిన రాజ్యాలతో కలిసి ఒక ఒడంబడిక చేసుకోవడమే మా ప్రధాన లక్ష్యమని కూడా స్పష్టంగా చెబుతూ ఉన్నాము. ఈ నిషేధాలు అమలు జరిగేలా చూచేందుకు తగిన అజమాయిషీ ఏర్పాట్లు జరగాలనికూడా అంటున్నాము.

ఐతే బ్రిటన్, అమెరికాలు ఇంతవరకు ఇందుకు అంగీకారం కుదుర్చుకోవడంలేదు. అణ్వాయుధాలను తయారుచేసుకొని ఉన్న సోవియట్, బ్రిటన్, అమెరికాలు మాత్రమే గనుక ఇటువంటి చర్య తీసుకుంటే మానవ జాతి అంతా ఎంతో కృతజ్ఞతతో హర్షిస్తుంది. కాని, బ్రిటన్-అమెరికాలు ఇందుకు అంగీకరించడంలేదు.

అమెరికావారి తప్పుడు వాదన

అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిలిపివేస్తే పశ్చిమరాజ్యాల ఆర్థికవ్యవస్థలకు దెబ్బ అని పశ్చిమరాజ్యాల నాయకులు కొందరు, ముఖ్యంగా అమెరికా నాయకులు, భావిస్తున్నారు. ఈ విషయం ప్రస్ఫుటం.

ఇది పొరపాటు. పశ్చిమరాజ్యాల ఆర్థిక వ్యవస్థలకు దేనివల్ల నయినా ప్రమాదం ఉన్నదంటే అది అణ్వస్త్ర పరీక్షలనిలుపుదలవల్లగాని, ఆయుధోత్పత్తిపోటీని అంతమొందించడంవల్లగాని, కానేకాదు. అట్లాంటిక్ కూటమికి చెందిన దేశాలన్నిటి ఆర్థికవ్యవస్థలనూ అవరించి ఉన్న సైనికీకరణవల్లనే ఈ ప్రమాదం సంభవిస్తుంది.

ఈ సైనికీకరణ ఎంత ఎక్కువయితే, ఆ దేశాల్లో ఆర్థిక సంక్షోభం అంత తీవ్రమవుతుందనడానికి తగిన కారణాలున్నాయి.

అమెరికా అణ్వస్త్ర పరీక్షలను సాగించింది, అణు హైడ్రోజన్ బాంబులనుకూడా తయారుచేసిఉంచుకుంది. అయినప్పటికీ అమెరికాలో నేడు 6½ లక్షల మందికి నియోగ్యబాధ తప్పలేదు.

ప్రమాదకరం

అణు, హైడ్రోజన్ ఆయుధాల పరీక్షలను కొనసాగించడం చాల ప్రమాదకరం. ఒకమోస్తరు దేశంలోని జీవరాసి సంతతినీ ఒక్క-హైడ్రోజన్ బాంబు హతమార్చగలదు.

అందులోనూ, రాకెట్లు తయారుకావడంతో, ప్రపంచంలో ఏ భాగమైనాసరే ఇలాంటి సర్వవినాశనానికి గురికావలదు. కాబట్టి అణ్వస్త్ర పరీక్షలు ఇంకా కొనసాగినట్లయితే ఏమి మూడగలదో గ్రహించడానికి పెద్ద భావనాపటిమ అక్కరలేదు.

"పరిశుద్ధ బాంబులు" (అమెరికావారు కేడియో ధార్మిక ప్రసారంలేని అణుబాంబును తయారుచేస్తున్నామనిచెప్పి, దానికి ముందు నానా పేర్లిచ్చిన పేరిది—సం) అంటూ కొందరు ఎంతో ఇంపయిన వ్యాసాలు రాస్తున్నారు. ఇదంతా అసలు సమస్యనుండి ప్రజలదృష్టిని మళ్ళించే ప్రయత్నంతప్ప మరేమీకాదు.

అమానుష ఘోరణి

యుద్ధాన్ని నివారించేందుకు అణు హైడ్రోజన్ బాంబులు ఉండడం అవసరం అని అమెరికాలో కొందరి వాదన. రెండవ ప్రపంచయుద్ధంలో హిరోషిమా, నాగసాకీ నగరాలపై అణుబాంబు ప్రయోగాలను సమర్థిస్తూ ఆనాటి అమెరికా ఆధ్యక్షుడు ట్రూమన్ చేసిన వాదన, ఈ వాదనా ఒక్కటే. అణుబాంబులు మానవజాతికి శ్రేయస్కరంఅని చెప్పడానికి మీరు ప్రయత్నిస్తున్నారు. కాని ఈ ఘోరణి ప్రపంచాంతికి, మానవ జాతి ప్రయోజనాలకూ పూర్తిగా విఘాతం.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిషేధిస్తే, ఇక ఆ ఆయుధాల ఉత్పత్తి కూడా ఆగిపోతుందని, ఇన్నుడీ నిషేధాన్ని ప్రతిఘటిస్తున్నవారి భయం. అలాంటిదేమీ మనకంచిన. ఆట్లాంటిక్ కూటమివారి ఉన్మాదాన్ని ఈ పాటవ పరీక్షల నిషేధం కొంతయినా తగ్గించగలిగితే, అదే ఒక గొప్ప విషయం అవుతుంది.

అణ్వస్త్ర పరీక్షలను నిషేధించడంలో బ్రిటన్, అమెరికాలు కూడా సోవియట్‌తో కలిసివస్తే, ప్రస్తుతం ప్రపంచమానవ జాతికింతటికీ సంబంధించిన ఒక ముఖ్య సమస్య ఎట్టకేలకు పరిష్కారం కాగలదు. అణ్వస్త్ర పాటవపరీక్షలు అన్ని దేశాల్లోనూ శాశ్వతంగా అంతం కాగలవు.

తప్పు అంచనా

ఇప్పుడీ అణ్వస్త్ర పరీక్షల విషయంలోనే కాకుండా, యిది వరలో సాయుధబలాల తగ్గింపు విషయంలో కూడా సోవియట్ తనంతటతానుగా నిర్ణయాలు చేసింది.

అయితే, నిరాయుధీకరణ విషయంలో ఒక్క సోవియట్ చొరవ తీసుకుంటూ ఉంటుంది, తమవట్టుకు తాము ఆయుధబలాలను పెంచుకుంటూ పోవచ్చునని పశ్చిమరాజ్యాల వారు అనుకుంటే వారి అంచనాలు పూర్తిగా తప్పు కాగలవు.

బ్రిటన్‌లో కలవరం

లండన్, ఏప్రిల్ 1

సోవియట్ ప్రభుత్వం తనంతట తానుగా అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిలిపివేయడానికి నిర్ణయించడం బ్రిటిష్ రాజకీయవర్గాల్లో తీవ్రమైన కలవరం కలిగించింది. బ్రిటన్ - అమెరికాలతో నిమిత్తంలేకుండా, అంతర్జాతీయ బడంబడికకోసం కాచుకొని కూర్చోకుండా, సోవియట్ ఇలా చొరవతీసుకోవడం ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని విపరీతంగా ఆకర్షించగలదని వారు ఒప్పుకొనకతప్పడంలేదు. ఇది బ్రిటిష్ పాలకవర్గానికి మహాఇబ్బందిగా కూడా ఉంది.

ముఖ్యంగా ఏ రాజ్యాకూటమితోనూ చేరని దేశాల్లో సోవియట్ చర్య ప్రభావం ఎక్కువగా ఉండగలదనీ, నిజానికిది ప్రచారరంగంలో మొదటి స్పుత్నిక్‌కన్నా గొప్ప విజయమనీ వీరు, విధిలేక ఒప్పుకుంటున్నారు.

బ్రిటన్, అమెరికాలు కూడా త్వరగా ఇలాంటి చర్యకు పూనుకోనకపోతే, అవి నష్టపడతాయని వీరు గుర్తిస్తున్నారు.

"అసలీయా ప్రజలకు మా వైఖరిని వివరించి చెప్పడం ఎలా?" అని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ అన్నట్లు బ్రిటిష్ పత్రికల్లో ఒక వార్తవచ్చింది.

అమెరికా ప్రభుత్వం ప్రకటన ఇప్పుడేలా ఉన్నప్పటికీ, త్వరలోనే వారుకూడా తమ అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిలిపివేసి, సోవియట్‌తో సరిసమానం అని అనిపించుకోగలరని ఇక్కడొక వదంతిఉంది. అయితే, ఒక "పరిశుద్ధబాంబు" పాటవపరీక్షను జరిపిన తరువాత అమెరికా ఈ చర్యతీసుకుంటుందని అనుకుంటున్నారు.

అమెరికా గనుక అణ్వస్త్రపరీక్షలను నిలిపివేయడానికి నిర్ణయిస్తే, బ్రిటన్ పెద్ద చిక్కులో పడిపోతుందని బ్రిటిష్ రాజకీయ వర్గాలవారంటున్నారు. అణ్వాయుధాల విషయంలో సోవియట్, అమెరికాలకన్న బ్రిటన్ బాగా వెనుకబడిఉంది. వాటితో సరి ఉడ్డకావలసి ఉంది. అయితే, ఆరెండు దేశాలూ అణ్వస్త్ర పరీక్షలను మానుకున్న తరువాతకూడా బ్రిటన్ ఆఅయుధపరీక్షలనుకొనసాగిస్తే బ్రిటన్ ఒక్కటే యుద్ధోన్మాదిగా మిగిలి ఉంది అనే అపవాదు చుట్టుకొంటుంది. ఇవే బ్రిటన్‌ని ఎదుర్కొంటున్న సందిగ్ధావస్థ.

బ్రిటిష్ సాంకేతిక నిపుణులకు అణ్వాయుధాలకు సంబంధించినఅన్ని రహస్యాలనూ చెప్పడానికి అమెరికా అంగీకరిస్తే, అప్పుడు బ్రిటన్ కూడా ఈ పరీక్షలను నిలిపివేయడానికి పూనుకోగలదని ఇక్కడ అనుకొంటున్నారు.

రష్యా నిర్ణయానికి జపాను హర్షం

టోకియో, మార్చి 31

అణ్వస్త్ర పరీక్షలను తనమట్టుకు తాను నిలిపివేయడానికి నిర్ణయిస్తూ సోవియట్ చేసిన ప్రకటనకు జపాను ప్రభుత్వం శాల హర్షం తెలిపింది. ఈ విషయాన్ని మంత్రివర్గ ప్రధాన కార్యదర్శి పత్రికా విలేఖరులకు తెలిపారు.

సౌరాష్ట్రంలో కాంగ్రెసు ఓటమి

కారణాల పరిశీలనకు నాయకుల సమావేశాలు

రాజకోట, మార్చి 31

సౌరాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెసు పరాజయ కారణాలను చర్చించడానికి వచ్చేవారం రాజకోటలోనూ, జునాగఢ్‌లోనూ కాంగ్రెస్ నాయకులు సమావేశాలు జరుపుతున్నారు.

ఈ సమావేశాలకు బొంబాయి రెవెన్యూమంత్రి శ్రీ రసిక్‌లాల్ పరిఖ్ పంచాయితీలమంత్రి రాదుభాయి ఆదానీ హాజరవుతారు.

సౌరాష్ట్రంలో కమ్యూనిస్టుల పలుకుబడీ, ప్రజాసోషలిస్టుల పలుకుబడీ ఆనాటికానాడు పెరగడంచూసి కాంగ్రెసువారు ఆందోళన చెందుతున్నారు.

మొన్న టి ఎన్నికల్లో కచ్, సౌరాష్ట్ర ప్రాంతాలనుంచి కాంగ్రెసువారు బొంబాయి శాసనసభకు మొత్తం 41 స్థానాలలోను 40 స్థానాలు గెలుచుకొన్నారు. లెజిస్లేటివ్ కౌన్సిలు స్థానాలు ఆరింటిలోనూ అయిదింటిని గెల్చుకొన్నారు.

పోతే ఈ నెలలో సౌరాష్ట్రంలోని 10 పట్టణాలకు మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. మొత్తం 120 స్థానాలలో కాంగ్రెసువారు పదిపదిహేను స్థానాలకు మించి సంపాదించలేకపోయారు.

ఉప్లేటా మున్సిపల్ ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన వీర్పడిన ప్రగతిశీలమండలివారు మొత్తం 19 స్థానాలలో 13 స్థానాలుగెలిచారు. రెండు స్వతంత్రులకు నాలుగు కాంగ్రెసువారికీ వచ్చాయి.

భయవదార్ మున్సిపాలిటీలో మహా గుజరాత్ జనతా పరిషత్తు పోటీలేకుండా మూడు స్థానాలు నెగ్గింది. మిగిలిన ఎనిమిది స్థానాలకు కమ్యూనిస్టు పార్టీతో కాంగ్రెసు పోటీచేసి ఒక స్థానాన్నిమాత్రమే సంపాదించలేక పోయింది.

1951 - 52 ఎన్నికల్లో త్రీభేబర్‌ని సౌరాష్ట్ర శాసనసభకు మొన్నటి ఎన్నికల్లో శ్రీ మనుభాయి షాని లోక్ సభకు పంపిన నియోజకవర్గం లోనే వున్నాయిఈ రెండుమునిపాలిటీలూ.

అలాగే ఉనా మున్సిపల్ ఎన్నికల్లో 11 స్థానాలకు పోటీచేసి కాంగ్రెసువారు ఒక్క స్థానాన్ని కూడా సాధించలేకపోయారు. ఆ స్థానాలన్నీ ప్ర. సో. పార్టీకి దక్కాయి. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఉనా తాలూకా కాంగ్రెసు నాయకుడే ఒకరు ఓడిపోయారు.

బగసారాలో కూడా మొత్తం 11 స్థానాలూ ప్ర. సో. పార్టీకే వెళ్ళాయి. ఇక్కడ కాంగ్రెసువారు ఎన్ని ప్రయత్నాలుచేసినా లాభంలేకపోయింది. ఆలాగే లింబియాలో కూడా కాంగ్రెసు వీర్పరచిన నామకిపార్టీ వారు మొత్తం తొమ్మిది స్థానాల్లోను ఓడిపోయారు.

సౌరాష్ట్రంలోని మొత్తం 11 జిల్లాలకు మేనెలలో జిల్లాబోర్డు ఎన్నికలు జరుగవలసివుంది. అందుకని ఈ పరాజయాలకు, ప్రతిపక్షాల విజయాలకు కారణాలవయడంకోసం ఇప్పుడు కాంగ్రెసు నాయకులు సమావేశమవుతున్నారు.

సాంకేతిక వివరాల్ని అవసరం చేసుకునేందుకు తగు ప్రోత్సాహకం ఇవ్వడం ఈక్లబ్ లక్ష్యాల్లో ప్రధానలక్ష్యాలని కూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

సేమసల్ సేవింగ్స్ సలహా సంఘాధ్యక్షులుగా శ్రీ పాటిల్ స్థానే హైమెంటు సభ్యులు శ్రీ టీకారామ్ పాలీవాల్ నియమితులైనట్లు ఒక ప్రకటన ప్రకటించింది.

కొత్త పరిశ్రమల అభివృద్ధికి బ్యాంకుల తోడ్పాటు

బొంబాయి, ఏప్రిల్ 1

ఇటీవల అమెరికా అందించిన 22 కోట్ల 50 లక్షల డాలర్ల సహాయంతో భారతదేశంలో నెలకొల్పబడే కొత్త పరిశ్రమల అభివృద్ధికి బ్యాంకులు మధ్యరకం ఆర్థిక సహాయాన్ని అందించే విషయమై భారత దేశంలోని ప్రధాన బ్యాంకుల ప్రతినిధులతో రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ హెచ్. వి. ఆర్యుగార్ నేడొక్కడ చర్చలు ప్రారంభించారు.

కొత్త పరిశ్రమల అభివృద్ధికై 40 నుంచి 50 కోట్ల రూపాయల వరకూ వినియోగించ వలసిందిగా బ్యాంకుల్ని కోరవచ్చునని కూడా తెలుస్తోంది.

పంజాబ్ కరణాల సమ్మె విరమణ

అంబాలా, ఏప్రిల్ 1

గత నాలుగుమాసాలుగా కొనసాగుతున్న పంజాబ్‌లోని రెవెన్యూ పట్వారీల (గ్రామోద్యోగుల) సాధారణ సమ్మె నేడు విరమించబడ్డట్టు ఆ సంఘ కార్యదర్శి శ్రీ పరమానంద శర్మ నేడొక్కడ ప్రకటించారు.

ప్రధాని నెహ్రూతో కొరికనుసరించి కార్యవర్గం సమ్మె విరమించడానికి నిశ్చయించినట్లు తెలుస్తోంది.

ఈ సమ్మె కొనసాగుతున్నప్పుడు దాదాపు 4 వేలమంది పట్వారీలు అరెస్టయినారు: దాదాపు రెండువేలమంది పట్వారీలకే ఉద్యోగాలనుండి ఉద్వాసన జరిగింది.

మొత్తం 13 వేలమంది రెవెన్యూ పట్వారీలు 1957 డిసెంబరు 12 నసమ్మె ప్రారంభించారు.

ఆంధ్రలో వేదపాఠశాల

హైదరాబాద్, ఏప్రిల్ 1

సంస్కృత విద్యాసమితివారి ఆధ్వర్యాన కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక వేద పాఠశాలను నెలకొల్పుతుంది. ఈ పాఠశాల నిర్వహణకు కేంద్రం ఏటా 30 వేలిస్తుంది.

ఈ పాఠశాలను గోదావరీ తీరానగల ధర్మపురిలో నెలకొల్పుతారు.

ఈ పాఠశాలలో ఏటా పదిపన్నెండు సంస్కారాలకుధ్య వయసుగల పదిసుంది విద్యార్థులను చేర్చుకొంటూ వుంటారు. వీరికక్కడ పది సంవత్సరాలపాటు చదువ బలసి వుంటుంది.

గురుసుఖ పరంపరగావచ్చే వేద విద్య ఉత్తరాదిన నశించింది. ఆ సంప్రదాయం దక్షిణాదిన మాత్రమే ఇంకావుంది. అందుకు ఈ పాఠశాలలో ఏటా ఉత్తరాది విద్యార్థులను అయిదుగుర్ని తీసుకుంటూ వుంటారు.

ఈజిప్ట్‌లోని ఐరాస సైనిక దళాధిపతిగా శ్రీ ఇందర్‌జిత్ రిఖ్ఖి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

ఈజిప్ట్‌లోని ఐరాస అత్యవసర సైనిక దళాధిపతిగా భారత సైనిక దళానికి చెందిన కెప్టెన్ ఇంద్రజిత్ రిఖ్ఖి నియమించబడ్డారని గాజాలోని ఐరాస అత్యవసర సైనికశాఖవారు ప్రకటించినట్లు ఐరాస సమాచార కేంద్రంనుంచి వార్తలు.

పశ్చిమబెంగాల్ జిల్లా ఎన్నికలు

కేరళలో కొత్తగా ఎన్నికలు

ఎన్నికలు, ఏప్రిల్ 1

కేరళలో కొత్తగా ఎన్నికలు జరుగవలసిందిగా పశ్చిమబెంగాల్ ఎన్నికల కమీషనర్ ఆదేశించారు. ఆనందగ్భంలో వేడుక్కగా జరిగిన ఒక ఉత్సవాన్ని కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ధాపసే ప్రారంభించారు. ఉత్సవ సభకు కేరళ ఆర్థికమంత్రి శ్రీ అచ్యుతమీనన్ అధ్యక్షత వహించారు. దీనితో ఇప్పుడు కేరళలో మొత్తం రెండుజిల్లా లయ్యాయి.

రేడియో లైసెన్సులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

గత సంవత్సరంతో పోల్చిచూస్తే ఈ సంవత్సరం 11 లక్షలకు పైగా రేడియో లైసెన్సు లివ్వబడ్డాయని కేంద్రరేడియో, సమాచారమంత్రిత్వ శాఖవారు వెలువరించిన సాంఖ్యకపోర్టులో వెల్లడయింది.

1957 డిసెంబరు 31 నాటికి అన్ని రకాల రేడియో లైసెన్సుల సంఖ్య: 13 లక్షల 41 వేల 216.

కేరళ కాంగ్రెసువారి నిజస్వరూపం

భూమిబదిలీలకు అవకాశం కల్పించాలని శాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకునిసూచన

తిరువనంతపురం, ఏప్రిల్ 1

భూ సంస్కరణలచట్టం చేసేలోగా భూస్వాములుచేసే భూమి బదిలీలను నిషేధించవలసిన అవసరంలేదనీ, కొంత కాలమైనా అట్టి బదిలీలకు అవకాశం కల్పించవలసిందనీ కేరళ శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు (శ్రీ) పి. టి. చాకో నేడు భూసంస్కరణబిల్లులపై శాసనసభ చర్చలో మాట్లాడుతూ అన్నాడు.

భూసంస్కరణ బిల్లుకి ఇంత ఎంతగానో తోడ్పడు తుందంటూ ఆయన ఇంకా ఇలా అన్నారు:

"భూమిలేని వారందరికీ భూమి యివ్వాలనే ఆశయం సదుద్దేశం, ఎందుకంటే యీ బిల్లును ఆచరణలో పెట్టినా, సరిపోయినంత ఆదనపు భూమి లభించదు. భూమికి గరిష్ఠ పరిమితినినిరంకుశంగా నిర్ణయించడం ఇది అన్యాయం. దీనికి బదులు పంటసుబట్టి భూములను నిర్ణయించి ఉంటే బాగుంటుంది. ప్లాంటేషన్ తోటలను బట్టిచూడా ఈ నిర్ణయం చేయాలి. భూస్వాములు బిల్లు వచ్చేలోగా భూములను బదిలీచేస్తే ఆందుపై నిషేధం ఉండటానికి లేదు. ఇటువంటి సర్దుబాట్లకు కొంత కాలం అవకాశం యివ్వాలి. ఇది భూసంస్కరణల వ్యతిరేకం కాదు. ప్రతిపక్షం కావడానికి తోడ్పడుతుందని నా అభిప్రాయం."

అంతకుముందు ప్ర. సో. పార్టీ సభ్యుడు శ్రీ ఎమ్. నారాయణ కురూప్ మాట్లాడుతూ ఈ బిల్లు భూస్వామ్య విధానాన్ని పూర్తిగా రద్దుచేయడంలేదన్నారు. భూస్వామ్య విధానాన్ని ఆట్టేపెట్టే అన్ని అంశాలను పెచెట్టే కమిటీవారు తొలగించి వేయాలని అన్నారు. భూముల ఆదాయాన్నిబట్టి గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలన్నారు.

ముస్లింలీగ్ సభ్యుడు శ్రీ పి. మొహమ్మద్ కోయా, నిర్ణీత పరిమితి కుటుంబ ప్రాతిపదికపై గాక వ్యక్తి ప్రాతిపదికపై నిర్ణయించ వీలుచేయాలని సూచించారు. చిన్న భూస్వాములకు ఇంకా ఉదారపరంగా వ్యవహరించాలన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. కె. విశ్వనాథన్, సంవత్సరానికి రు 3600 ఆదాయమైనా వచ్చే భూమికి గరిష్ఠ పరిమితి ఏర్పరచాలన్నారు. ప్రస్తుతం ఉన్న మినహాయింపులబట్టి నష్టపరిహారం లెక్కించాలని, సరసమైన కౌలు రేటుబట్టి లెక్కించరాదనిఅన్నారు.

శ్రీ ఆర్. రామచంద్రన్ (కాంగ్రెసు) మార్కెట్ రేటుబట్టి నష్టపరిహారం యివ్వాలన్నారు.

కేరళ శాంతిభద్రతలు

ప్రదేశ్ కాంగ్రెసుకమిటి తీర్మానం

ఎర్నాకుళం, ఏప్రిల్ 1

కేరళలో శాంతిభద్రతలుకొరవడుతున్నాయనీ ప్రభుత్వం శాంతిభద్రతలనైనా నెలకొల్పాలి లేదా తన చేతకానితనాన్ని ఒప్పుకొని పదవులకు రాజీనామా అయినా ఇవ్వాలని కేరళప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వారాంతం తీర్మానం చేశారు.

ప్లీడర్లలో శిక్షలనుభవిస్తున్న వారిని విడిచిపెట్టడం, కేసులను ఉపసంహరించడం, క్రిమినల్ ప్రాసీజరు కోడును పోలీసులు వాడకుండా చేయడం ఇవన్నీను పనులవల్ల రాష్ట్రంలో భద్రతాభావం నశించి అందరిలోనూ భీతావహం వ్యాపించిందని వారు పేర్కొన్నారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలు కొరవడ్డానికి కారణం ప్రతిపక్షాల వాదేనని బొధ్యతను ప్రతిపక్షాల వారిపైకి రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి నెట్టుతున్నారనీ కాంగ్రెసు కార్యకర్తలకు ఆదేశించారు.

శాంతిభద్రతలు కొరవడ్డానికి ప్రధాన కారకులు కమ్యూనిస్టుపార్టీ వారు, వారి "గూండాలు" మాత్రమేనన్న విషయం కేరళ ప్రజలకు తెలుసుననికూడా వారు పేర్కొన్నారు.

అందుచేత "అహింసాత్మక సత్యాగ్రహులు" ఈ ఆరోపణకాన్ని ఆక్షేపిస్తూ ఉద్యమాలు నడుపుటకుట్టండని కాంగ్రెసు కార్యకర్తలకు ఆదేశించారు.

కేరళ కాంగ్రెసువారి నిధి సేకరణ

75 వేల రూపాయలు వాగ్దానం 42వేల రూపాయలు వసూలు

విజయవాడ, ఏప్రిల్ 2

కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టుపార్టీ నిధికి 75 వేల రూపాయలు వాగ్దానాలు సేకరించగా, ఇప్పటికి 42 వేల రూపాయలు వసూలయ్యాయి డిసెంబరులో జరిగిన జిల్లా కమిటీ విస్తృత సమావేశం జిల్లాలో లక్ష రూపాయలు నిధి సేకరించాలని పిలుపు యిచ్చింది. 6వ జనవరి ఎన్నికలనాటి నుండి వెంటాడుతున్న అప్పుల భారాన్ని తొలగించుకోకుండా పార్టీ తనముందున్న రాజకీయ, నిర్మాణ కర్తవ్యాలను జయప్రదం చేయలేమని పార్టీ సభ్యులూ, ప్రజలూ అంతా భావిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసింది.

ఈ నిధి వసూలు కార్యక్రమాన్ని యిప్పటివరకూ జయప్రదంగా నిర్వహించిన కార్యకర్త లందరికీ జిల్లా కమిటీ హృదయ పూర్వక అభినందనలు అందజేస్తోంది.

రాష్ట్ర మహాసభ అయిన వెంటనే జనవరి 15 నుండి జిల్లా అంతటా కార్యకర్తలు పుత్సాహంగా నిధి వసూలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామాలలోనూ, పట్టణాలలోనూ యీ కార్యక్రమానికి ప్రజలిచ్చినతో పాటు కార్యకర్తలను పుత్సాహపరచింది: ఇంత పెద్ద మొత్తం వసూలు చేయగలమా? అని సంకోచంతో బయలుదేరిన కార్యకర్తలకు, పార్టీసభ్యులూ, ప్రజలూ చూపిన ఆదరణ, త్యాగనిరతి మిక్కుటమైన విశ్వాసాన్ని కలిగించింది. చాలగ్రామాలలో అనుకున్న అంచనాలనుమించి వాగ్దానాలు వచ్చాయి. పార్టీ యంత్రాంగాన్నంతా కదిలించి పని చేయించగలిగినట్లయితే యీ లక్ష్యమూపాయలేగాక, యింకా అవసరంగా వసూలయే అవకాశం వుందనేది స్పష్టమైంది.

పసూళ్ళ వివరాలు

తాలూకా	వాగ్దానం రూ.	వసూలు రూ.
జివి	16900	11700
నన్నివనం	18100	10300
గుడివాడ	12600	7500
విజయవాడ	12000	7000
నందిగామ	2300	1200
తిరువూరు	4200	2000
నూజివీడు	5000	1000
బందరు	4000	1400
మొత్తం	75100	42100

పాత్రికేయులకు ప్రెస్ క్లబ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

ప్రస్తుతం అమలులోవున్న కంపెనీల చట్టంలోని 25వ నిబంధనక్రింద భారత పత్రికలవారికి సంబంధించిన క్లబ్ ఒకటి రిజిస్టర్ చేయబడినట్లు ఆఖిల భారత వార్తాపత్రికా సంపాదకుల మహాసభ కేంద్రకార్యాలయంవారు చేసిన పత్రికా ప్రకటనలో తెలియ

కమ్యూనిస్టు పార్టీనిధి వసూళ్ల సంరంభం

గన్నవరంతాలూకాలో 10వేలు వసూలు

గన్నవరం, ఏప్రిల్ 1

కృష్ణాజిల్లా గన్నవరంతాలూకాలో కమ్యూనిస్టుపార్టీ నిధికిగాను ఇంతవరకు రు 18 వేలవరకు వాగ్దానాలు వచ్చాయి. దాదాపు రు 10 వేలు వసూలైంది. 32 గ్రామాలలో ఈ మొత్తాన్ని సేకరించాలి.

తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశమై పార్టీనిధినూళ్ళను సమీక్షించింది. పార్టీనిధివసూళ్ళ సంవత్సరంలో ప్రజలు చూపిన విశేష ఆదరాభిమానాలకు కృతజ్ఞతతెలిపింది. కాంగ్రెసు అభిమానులు సైతము అనేకమంది ప్రతిపక్షం బలంగా వుండవలసిన ఆవశ్యకతను గుర్తిస్తూ విరాళాలిచ్చిన ఉదారతాలంవిశేషంగా వున్నాయి. వారి సద్భావాన్ని అభినందిస్తూ జాతీయ ప్రయోజనాలను, ప్రజాస్వామిక హక్కులను, పీడిత ప్రజల ప్రయోజనాలను సాధించడానికి, కాపాడ్డానికి తాలూకాకమిటీ దీక్షతో పనిచేస్తుందని హామీ ఇస్తున్నది.

ఇప్పటికి 32 గ్రామాలలో రు 18 వేలకు పైగా వాగ్దానాలు చేయించి దాదాపు రు 10 వేలు పార్టీ నిధి వసూలుచేశారు. ఈ విషయంలో ప్రజలు చూపిన ఉత్సాహానికి తగినట్లుగా తాలూకాకమిటీ సభ్యులు గ్రామముఖ్యులు కలిసి పనిచేయలేక పోయారని విమర్శించుకొన్నది. అలా చేసినట్లయితే ఈపరికే అనుకొన్న 40 గ్రామాల్లోను రు 22 లేక 23 వేలకు తగ్గకుండా వసూలుచేయగల్గేవారు. ముఖ్యులు పార్టీకాంగ్రెసుకు వెళ్ళిపోవడంతో తక్కిన తాలూకా కమిటీసభ్యులు,గ్రామప్రముఖులు వాగ్దానాలు చేయించిన మొత్తాలు వసూలు చేయడమేగాక మిగిలిపోయిన గ్రామాలలో కూడ వసూలు చేయడంద్వారా కనీసం రు. 20 వేలు తక్కువ కాకుండా పూర్తిచేసి పార్టీని ఆర్థిక బాధనుండి బయట పడవేయడంలో తోడ్పడగలమని హామీ ఇస్తున్నది.

కొండపాటూరులో రు 300 లు వసూలు

కాకుమాను, మార్చి 31

బాపట్లతాలూకా కొండపాటూరులో కమ్యూనిస్టుపార్టీ నిధికి వ్యవసాయకూలీలతుండి రు 100 లు వాగ్దానాలు వచ్చాయి. ఇందులో రు 25 లు వసూలైంది. పాలేర్లు 40 మంది కలసి రు 25 లు వాగ్దానం చేశారు. ఇందులో రు. 14 లు వసూలైంది. గ్రామం మొత్తంమీద పార్టీనిధికి రు. 600 లు వాగ్దానాలు వచ్చాయి. ఇందులో రు. 300 లు వసూలైంది.

తాలూకా సెక్రటేరియట్ సభ్యులు శ్రీబండి వెంకటేశ్వర్లుగారి నాయకత్వాన స్థానికపార్టీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఈ విరాళాలు వసూలుచేశారు. కాంగ్రెసు పెద్దలు,యితరప్రజాసంఘాలవారుసైతము శక్తికొలది పార్టీకి నిధి ఇచ్చారు.

నిధిసమీళ్ళ సందర్భంలో మార్చి 25 వ తేదీన బహిరంగసభ జరిగింది. శ్రీ తిరిగోపుల వీరాస్వామిగారు అధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీవేములపల్లి శ్రీకృష్ణగారు ఉపన్యసించారు.

తాళ్లూరు గ్రామంలో రు 351 లు వాగ్దానం

నెల్లూరు, మార్చి 31

నెల్లూరు జిల్లా కనిగిరి తాలూకా తాళ్ళూరులో కమ్యూనిస్టు పార్టీనిధికి 40 మంది రు 351 లు వాగ్దానం చేశారు. మరో రు 50 లు వచ్చే అవకాశంవుంది. తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు కోటిపాటి గురుస్వామిరెడ్డి, చామంరెడ్డి,నరసింహారెడ్డి, బాలు ఓబులురెడ్డిగార్లు స్థానిక కార్యకర్తలైన వేరెల్లి సత్యం, ఆరికట్ల కోటిలింగం,కొత్తసుబ్బారావుప్రభృతులతో కలిసి పార్టీ నిధికి వాగ్దానాలు చేయించారు.

పదిరూపాయలవరకూ వాగ్దానాలు చేసిన వ్యక్తులపేర్లు : షేక్ చినమాలుసాహెబ్, పాలూరి ఎరికలయ్య, సంగని మాలకొండయ్య, మాచ్నేని సుబ్బయ్య, గంగవరపు ముసలయ్య, కొనపాని సుబ్బయ్య, మూలె వెంకొండయ్య, గంగవరపు చిన నరసింహం, గంగిరెడ్డి సుబ్బారాయుడు.

ఇరవైరూపాయల వరకు వాగ్దానాలు చేసిన వ్యక్తులపేర్లు : పాలూరి రెడ్డిరికలయ్య, కొత్త సుబ్బారావు, వేరెళ్ళ వెంకట సత్యనారాయణ.

ముస్లిం సానుభూతిపరులు పాతిక రూపాయల చొప్పున వాగ్దానాలు చేశారు. ఆరికట్ల కోటిలింగం రు 12 లు, వేరెళ్ళ వెంకయ్య, వేరెళ్ళ వెంకటేశ్వర్లు చెరి రు 15 లు, సంగని ఓబయ్య రు 25 లు వాగ్దానం చేశారు.

కోపూరు

కోపూరు మోడరన్ రైస్‌మిల్లులో శిక్షా పనిచేసే నలుగురు కార్మికులు రు. 5 లు, కోపూరు పట్టణ బీడీకార్మికులు పన్నెండుమంది రు. 6 లు విరాళం ఇచ్చారు.

ఆదోని కార్మికులచే రు 411 లు విరాళం

ఆదోని, మార్చి 31

కర్నూలుజిల్లా ఆదోని స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ లిమిటెడ్ కార్మికులు కమ్యూనిస్టుపార్టీ నిధికి రు 411 లు విరాళమిచ్చారు. మరో రు 30 లు వాగ్దానం చేశారు.

శ్రీయుతులు ఆర్. ఎ. ఆహమద్, సంగన్న, పి. కృష్ణమూర్తి, టి. ఈశ్వర్, కన్న,చుసేవ,ఎస్.ఆర్, కె.రామయ్య, వరదరాజులుగార్లు దళంగా ఏర్పడి నిధివసూళ్లు చేశారు.

పెండ్లి వానుకలు

అనంతపురం, మార్చి 31

అనంతపురం తాలూకా ముస్లిం గ్రామంలో శ్రీ పెద్ద హనుమంతప్ప గారు తమ కుమారుని వివాహ సందర్భంలో రు 5 లు, పాటిల్ శ్రీరామచంద్రరెడ్డి, పెద్దక్క ఈ ఇరువురి వివాహ సందర్భంలో రు 10 లు కమ్యూనిస్టుపార్టీకి విరాళం మిచ్చారు.

ఇప్పనపాడులో రు. 150 లు వాగ్దానం

ఇప్పనపాడు, మార్చి 31

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా ఇప్పనపాడులో కమ్యూనిస్టుపార్టీ నిధికి రు. 150 లు వాగ్దానం వచ్చింది.

ఈ సందర్భంలో మార్చి 29 వ తేదీ సాయంకాలం బహిరంగసభ జరిగింది. పంచాయితీ సభ్యులు శ్రీ యిర్రోతు సూర్యారావుగారు అధ్యక్షత వహించారు. రాష్ట్రీ కమ్యూనిస్టు నాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు పార్టీ లక్ష్యాలను గురించి, కేరళ ప్రభుత్వ పరిపాలనా విశిష్టతనుగురించి వివరించారు.

అధ్యక్షులు తమ అంతోద్యపన్యాసంలో ఇప్పనపాడు పురజనుల తరఫున కమ్యూనిస్టు పార్టీ నిధికి రు 150 లు విరాళం మిస్తామని వాగ్దానం చేశారు.

కడప తాలూకాలో పార్టీనిధి వసూళ్ళు

కడప, మార్చి 31

కడప తాలూకా కమ్యూనిస్టు కార్యకర్తలు శ్రీ ఎన్ నాగిరెడ్డి, ఎన్. ఈశ్వరరెడ్డి, కె. రామకృష్ణారెడ్డిగార్ల వల్లూరు ఫీర్కాలో పర్యటించి పార్టీ నిధి వసూళ్లు చేశారు.

కొప్పోలులో రు 50-8-0 లు వాగ్దానాలు వచ్చాయి; రు 27-8-0 లు వసూలైంది. పుత్తేచిన్నాయపల్లెలో రు 5 లు వాగ్దానాలు వచ్చాయి. కొత్త పల్లెచిన్న నాగిరెడ్డిపల్లెలో రు 15 లు వాగ్దానాలు వచ్చాయి; రు 5 లు వసూలైంది. గంగాయపల్లెలో రు 7 లు వాగ్దానాలు వచ్చాయి; రు 2 లు వసూలైంది.

చింతకొమ్మదిన్నె ఫీర్కాలో జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు శ్రీ కె. వెంకట్రాయరెడ్డి ప్రభృతులు పర్యటించారు. పార్టీ నిధికిగాను పడిగేలపల్లెలో రు. 80 లు, దౌలత్‌పురంలో రు. 51 లు వాగ్దానాలు వచ్చాయి.

మంగాపురంలో పార్టీ నిధి వసూళ్ళు

నెల్లూరు, మార్చి 28

ఇటీవల బుచ్చిరెడ్డిపాళెం తాలూకా మంగాపురంలో శ్రీ రాగిపిండి చిన్నకోటయ్యగారి ఆధ్వర్యంలో బహిరంగసభ జరుపబడింది.

మరుదినం, ఎన్. కాశిరెడ్డి, తాలూకాకమిటీ సభ్యులు శ్రీయుతులు కొండూరు పెద్దబ్బయ్య, చిన్న బ్బయ్య, బి. వెంకటయ్య, మరో 15 మంది పార్టీ సభ్యులు దళంగా బయలుదేరి మొదట శ్రీ వేపా వెంకటపతిగారి దగ్గరకు పార్టీ నిధి కొరకు వెళ్ళగా పంటలు పోయినను ఆయన ఉదారంగా ఆర్థ నూటపదహార్లు (రు 58 లు) ఇచ్చారు. మరో మిత్రుడు రు 58 లు ఇచ్చారు. పంటలు పోయినను రైతు, కూలీలు చాల ఉదారంగా ఇచ్చారు. సాయంత్రానికి రు 433 లు వాగ్దానాలైనవి. తర్వాత సగం వాగ్దానాలు వసూలైనవి. మిగతా వాగ్దానాలు వసూలు చేయబడుతున్నవి.

అద్దంకి ప్రాంతంలో పార్టీనిధి వసూళ్లు

అద్దంకి, మార్చి 31

ఒంగోలు తాలూకా అద్దంకిలో కమ్యూనిస్టు పార్టీకి రు 530 లు వాగ్దానాలు వచ్చాయి. రు 223 లు వసూలైంది. వెంకటాపురంలో రు 50 లు వాగ్దానాలు వచ్చాయి. రు 8 లు వసూలైంది. విప్లవ్లంవారిపాలెం వ్యవసాయ కూలీలు రు 30 లు వాగ్దానం చేశారు. శ్రీ చెన్నపాటి కోటయ్యగారి (చినకొత్తపల్లి) ద్వారా రు 50 లు వాగ్దానాలు వచ్చాయి; రు 27 లు వసూలైంది. కొటికలపూడిలో రు 40 లు వాగ్దానాలు వచ్చాయి.

నిధి వసూళ్ళ సందర్భంలో మార్చి 29 వ తేదీన శ్రీ వి. రామకోటయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ వేములపల్లి శ్రీకృష్ణగారు ఉపన్యసించారు.

ఆలమూరు ప్రాంతంలో రు 428 లు విరాళం

ఆలమూరు, మార్చి 31

తూర్పుగోదావరిజిల్లా ఆలమూరు గ్రామ కమ్యూనిస్టుకమిటి రు 116 లు, పెదపళ్ళ గ్రామకమ్యూనిస్టు కమిటీ రు 116 లు, చింతలూరు గ్రామ కమ్యూనిస్టుకమిటి రు 116 లు, సీతపళ్ళ గ్రామ కమ్యూనిస్టుకమిటి రు 80 లు పార్టీ నిధికి విరాళమిచ్చాయి.

ప్రాంతీయవార్తావళి

పొదిలికి మంచినీటి నరఫరా

మంత్రి వద్దకు రాయబారం

హైదరాబాదు, మార్చి 31

పొదిలి బావులలో ఫ్లోరిన్ వున్నందున జబ్బులు వస్తున్నాయనీ కనుక విశ్వేశ్వరాపురంనుంచి మంచి నీటి సరఫరా పథకానికిగాగల లక్షా 25 వేల రూపాయలకు గాను పంచాయితీవారు 20 వేల రూపాయలు ఇవ్వడానికి తీర్మానించారని మొన్న 25 వ తేదీ నాడు శాసనసభ్యులు శ్రీ యస్. కాసిరెడ్డిగారు స్థానిక స్వపరిపాలనశాఖా మంత్రిగారిని కలుసుకొని చెప్పారు. మిగతా డబ్బును ప్రభుత్వం పెట్టుకొని పథకాన్ని మంజూరు చేయాలని కోరుతూ ఒక మహజరును ఆయనకు సరుర్పించారు.

మంత్రిగారు తప్పక అనుకూల చర్యలు సైకొనగలమని హామీ ఇచ్చారు.

పొదిలి తాలూకాలో నీరా సొసైటీలు

హైదరాబాద్, మార్చి 31

పొదిలితాలూకాలో కొన్నిగ్రామాలలో మాజీ కల్లుగీత వారికి నీరా సొసైటీలు పెట్టుకొనే అనుమతిఇవ్వాలని శాసనసభ్యులు శ్రీ కాశిరెడ్డిగారు రెవిన్యూ మంత్రిగారికి విజ్ఞప్తిచేశారు.

రాష్ట్రంలో 300 నీరా సొసైటీలకు అనుమతిస్తున్నామనీ, ఇందులో మీకుకూడా ఇస్తామనీ మంత్రిగారు చెప్పారు.

పొదిలితాలూకా రాజుపాలెం, మర్రిచుడి, చినమానగుండం, సాలనూతల, మహమ్మదాపురం, ఎడవల్లి, తాడివారిపల్లి, గ్రామాలలోవున్న తాటిచెట్లనుంచి నీరాతీయడానికిగాను అక్కడి మాజీ కల్లుగీతవారికి అనుమతివ్వాలని శ్రీ కాశిరెడ్డిగారు కోరారు. ఈ ప్రాంతంలో కరువు పరిస్థితులవల్ల పనులులేక వీరు బాధపడుతున్నరనికూడా ఆయన మంత్రిగారికి వివరించారు.

బోగోలుగ్రామంలో పేదల ఇండ్లపట్టాలు

వెంటనేఇవ్వాలని ఆందోళన

బోగోలు, మార్చి 31

నెల్లూరుజిల్లా కావలి తాలూకా బోగోలు గ్రామంలో సర్వేనెంబరు 216-1) లో యు 5-16 సెంట్లలో సుమారుగా 30 సంవత్సరాలనుండి నిరుపేద ఎరుకలవారు, క్రైస్తవులు కలిసి 53 మంది కుటుంబీకులు యింళ్లు కట్టుకొని కాపురంచేస్తూ యున్నారు. ఇండ్లవారీగానేనే (లేఅవుటు ఆఫీసు వుండులేదు) గత 30 సంవత్సరములనుండి సైదు 50 నిరుపేద కుటుంబీకులు గవర్నమెంటువారు నిర్ణయించిన తరము శిస్తు వారి వారి యింళ్లకు విధ్యుక్తముగా చెల్లించుచున్నారు. సుమారు 10 సంవత్సరములనుండి ఆఫీసులద్వారాను, స్వయముగానూవిన్న వించుకొంటూనే యున్నారు.

సుమారు వీడ్లకు ఇండ్లపట్టాలకు సంబంధించిన రికార్డులను అనగా ఎ మెమొరాండములు గ్రామాధికార్లస్థలయారు చేసి తాలూకా ఆఫీసుకు (కావలి తహశీల్‌దారు వారికి) పంపించి యున్నారు. కావలి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డిగారుకూడ సైనిరుపేదకుటుంబీకులకు ఇండ్లస్థలాలకు పట్టాలు ఇవ్వమని నెల్లూరు జిల్లా కలెక్టరువారికి సిఫార్సుచేసి యున్నారు. అప్పటికిని జిల్లా, తాలూకా అధికార్లు ఈ విషయంలో యేచర్యా తీసుకోలేదు. కావలితాలూకా లేహశీలుదారువారి ఆఫీసులో విచారించగా బోగోలు ఫీర్కా రివెన్యూ యిన్‌స్పెక్టరుగారికి పంపామని తెల్పారు. ఇంతే ఆలజడి జరుగుచుండగా బోగోలు పంచాయితీ బోర్డువారు ఏ మెమొరాండములో కూడ ఇండ్ల పట్టాలకు ఇవ్వనవచ్చునని ఆక్షేపణలేదని తెలియజేశారు. పైన నిరుపేద కుటుంబీకులు నివసిస్తూన్న యిండ్లప్రదేశము గ్రామంలో ఎరకిలే ఎలాంటి ఆక్షేపణలేదు. గ్రామాధికార్లు, పంచాయితీబోర్డు ఆక్షేపణ లేదు. కాని యింతవరకు యిండ్లకు పట్టాలను యివ్వకుండా ప్రభుత్వం జాగుచేస్తున్నది. ప్రభుత్వం అధికార్లు కూడ ఈ విషయంలో ఎచ్చటి జాగుజరుగుచున్నదికూడ వెంటనే విచారించి పట్టాలను యివ్వవలసిందిగాను, అనేంట్లో కూడ శాసనసభ్యులు ఈ విషయాన్ని

దళబంధం చెరువు మరమ్మత్తు

హైదరాబాదు, మార్చి 31

నెల్లూరుజిల్లా పొదిలి తాలూకా ఉమ్మడి వెలిగండ్ల గ్రామంలోవున్న దళబంధంచెరువుకట్ట తెగిపోయిందని దాన్ని మరమ్మత్తు చేయించుకొనే స్తోమత అక్కడి దళబంధందార్లకు లేదనీ కనుక దాన్ని ప్రభుత్వం స్వాధీనంచేసుకొని మరమ్మత్తు చేయించాలనీ శాసనసభ్యుడు రెవిన్యూ మంత్రికి మొన్న విజ్ఞప్తిచేశారు. దీన్నైనా అనుకూల చర్యలు తీసుకోగలమని రెవెన్యూమంత్రి హామీ ఇచ్చారు.

పెదారికట్లు హైస్కూలు

హైదరాబాద్, మార్చి 31

నెల్లూరుజిల్లా పొదిలి తాలూకా పెదారికట్లులో గత సంవత్సరంవరకు హైస్కూలువుంది. కాని భవనాలు లేనందున ఏ సంవత్సరానికా సంవత్సరం హైస్కూలును తీసివేసేస్తున్నారు. దానితో సైతరగతి పిల్లల సంఖ్య తగ్గింది. అందుకని 1957 జూన్‌నుంచి నాలుగైదు ఆరుఫారాలు ఎత్తివేశారు. కాని ఈ ఏడాది భవనాలు పూర్తి అవుతున్నాయి. ఒకటి రెండు మూడు ఫారాల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. అందుకనిసై ఫారాలను తెరవాలని శాసనసభ్యులు శ్రీ కాశిరెడ్డిగారు విద్యాశాఖామాత్యులకు విజ్ఞప్తిచేయగా రిపోర్టులను తెప్పించి తగు చర్య తీసుకొంటామని ఆయన చెప్పారు.

సింగరేణిలో జీవన వ్యయ ప్రమాణం పెరుగుదల

శ్రీ టి. బి. విఠలరావు ప్రకటన

కొత్తగూడెం, మార్చి 31

సింగరేణిలో జీవనవ్యయ ప్రమాణ నూచి 1957 జూలైనుంచి డిసెంబరు వరకూ చామాసాన 113 పాయింట్లు వుందని కార్మికసంఘం, యాజమాన్యం దృష్టికి కొనివచ్చిందనీ, లేబరు అప్పీలేట్ ట్రిబ్యునలు తీర్పు ప్రకారం 1958 జనవరినుంచీ కార్మికులకు అదనంగా నెలకు 4-14-0 కరువు భత్యం రావలసివుంటుందనీ సింగరేణిని కార్మికసంఘం అధ్యక్షుడు శ్రీ టి. బి. విఠల రావుగారొక ప్రకటన చేశారు.

కార్మికుల కరువుభత్యం పెంచాలంటే బొగ్గుధరను తదనుగుణంగా పెంచాలని భారతసిని సంఘంవారు సలహాలిచ్చినట్లు గని మేనేజ్‌మెంట్ కౌన్సిల్ సంఘానికి తెలిపారు. కాని ప్రభుత్వరంగంలో వున్న ఈ గని వారు ప్రయివేటు గని యజమానుల సలహాను పాటించడం ఆశ్చర్యంగా వుంది.

ప్రభుత్వ పరిశ్రమలే ట్రిబ్యునలు తీర్పులను అమలు జరపకపోతే ప్రయివేటు యజమానులచేత ఆ తీర్పులను అమలు జరిపించే నైతికబలం ప్రభుత్వాని కెక్కడుంటుంది ?

అందుకని ప్రభుత్వం గని కార్మికుల విషయంలో తన వైఖరిని మార్చుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను అని శ్రీ విఠలరావుగారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ట్రిబ్యునలుతీర్పును అమలుజరిపించుకొనడంకోసం కార్మికులంతా సంఘటితంగా వుండాలనికూడా ఆయన విజ్ఞప్తిచేశారు.

సూరేపల్లి హైస్కూలులో టీచర్ల తొలగింపు

భట్టిప్రోలు, మార్చి 31

సూరేపల్లితాలూకా సూరేపల్లి హైస్కూలు కమిటీవారు తొమ్మిదిమంది ఉపాధ్యాయులను తొలగిస్తూ మూడునెలల నోటీసులు జారీచేశారు. ఈ ఉపాధ్యాయులు ఏడెనిమిది సంవత్సరాలనుండి హైస్కూలులో పనిచేస్తున్నారు.

మంచిర్యాలలో ఘనీ సప్తాహం

మంచిర్యాల, మార్చి 31

మంచిర్యాలలో మొన్న 10 వ తేదీనుంచి 16 వ తేదీవరకు ఘనీ సప్తాహం జరిగింది. ఆ ఆరురోజు సాయంత్రం ఊరేగింపు జరిగింది. అందులో పురపాలకసంఘాధ్యక్షులు ఎస్. ఎల్. కాంతం, ఉపాధ్యక్షులు గొంతా రాములు, కౌన్సిలర్లు కె. వి. రమణయ్య, బదరీ నారాయణశర్మ, వెంకటురావుగార్లు హాజరై ప్రసంగించారు. సాయంత్రం జరిగిన సభలో గ్రామ పరిశ్రమల ఇన్‌స్పెక్టరు శ్రీ వి. సాంబశివరావుగారు గానుగుల ప్రయోజనాన్ని, ఘనీ సప్తాహ ఆశయాల్ని తెలిపారు.

పలాసా పట్ట అగ్ని ప్రమాదం

పలాసా, మార్చి 29

నిన్న ఉదయం పలాసాపట్ట గల పురుషోత్తమపురం అను గ్రామంలో అగ్ని ప్రమాదంవల్ల ఆరు ఇళ్ళు ధ్వంసమయ్యాయి. అగ్ని ప్రమాదం చుట్టుపక్కలకు వ్యాపించకుండా శ్రీ సై. ఎస్. మూర్తి, ఎస్. లచ్చయ్య, ఎస్. రామయ్య ప్రభృతుల పురజనుల సహాయంతో నిప్పు నార్పారు.అక్కడికి టీటుమీదవచ్చిన పోలీసు జవాన్లుకూడా నిప్పు నార్పడంలో ప్రజలకు తోడ్పడ్డారు.

విసుకొండ తాలూకాలో కరువు పరిస్థితులు

రివెన్యూ మంత్రివద్దకు రాయబారం

హైదరాబాద్, మార్చి 30

శాసనసభ్యులు శ్రీ నలబోలు గోవిందరాజులు, జిల్లా వ్యవసాయ దారుల సంఘం కార్యదర్శి శ్రీగుట్టపల్లి సుబ్బారావుగార్లు,రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారిని కలసుకొని వినుకొండ తాలూకా కరువు పరిస్థితులపై ఒక మెమొరాండము సమర్పించారు. మెమొరాండములోని విషయాలు సావధానముగా చర్చించినమీదట అధికారుల అంచనాలు ఎట్టున్నప్పటికీ కలెక్టరును రిపోర్టు పంపమని కోరుతున్నానని, కలెక్టరు రిపోర్టు రాగానే తాలూకా మొత్తానికి శిస్తువసూళ్ళు ఆపివేసినట్లుగానే తాలూకా అంతటినీ కరువుప్రాంతంగా ప్రకటించి మెమొరాండములో కోరిన తక్షణ కరువు నివారణ చర్యలు అమలు జరుపగలమని మంత్రి హామీ ఇచ్చారు.

మంత్రికి సమర్పించిన మెమొరాండములో, ఈ సంవత్సరం కరువు బాధకులోనైన ప్రజానీకానికి శిస్తు వసూళ్ళు ఆపడంమాత్రమే చాలదని, వారికి ఇతరత్రా జరిగిన సహాయ కార్యక్రమాలు యేమీలేవని, కూలి పని చేసి జీవించడానికైనా అవకాశం లేక పస్తులు వుంటున్నారని, కొందరు వలస వెళ్ళుకున్నారని, కలరా, స్పోటకం వగైరా అంటువ్యాధులు వ్యాపించి సుమారు 200 మంది చనిపోయారని, యిప్పటికంటా స్పోటకం గ్రామాదులలో ఉధృతంగా వున్నదని, పశువులకు కూడా దొమ్మ, జబ్బవాపులు, గాలికుంటు తగిలి వందల తరబడి మరణించుటవలన రైతాంగం నష్టకష్టాల పాలైనారనీ మెమొరాండంలో తెలియజేశారు.

గ్రామాధికారుల అంచనాలను ఆధారంగా నైకొని కొన్ని గ్రామాలను మాత్రమే కరువు ప్రాంతంగా ప్రకటించినందుట అన్యాయమనీ, గనుక తాలూకా మొత్తమును కరువు ప్రాంతంగా ప్రకటించి తక్షణ సహాయ కార్యక్రమాలు అనుల జరుపాలనీ, పూర్తిగా శిస్తువసూళ్ళు చేయాలనీ మెమొరాండంలో కోరారు.

దుర్యోధన పాత్రాభినయ పోటీలు

గుడివాడ, ఏప్రిల్ 1

ఆంధ్ర నాటక పరిషత్తు వార్షికోత్సవ సందర్భంలో దుర్యోధన పాత్రాభినయ పోటీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించడానికి ఏప్రిల్ 15 ను ఆఖరితేదీగా పరిషత్తు కార్యవర్గం నిర్ణయించిందని కార్యదర్శి శ్రీ పసల సూర్యచంద్రరావుగారు తెల్పుతున్నారు.

పోటీలో స్వాగతగీతం,యువరాజ దరఖాస్తు ఫారాలను ఇతర వివరాలను గుడివాడ పరిషత్తు కార్యాలయానికి వ్రాసి తెప్పించుకోనవచ్చును. పోటీదార్లు దరఖాస్తు రుసుము పది రూపాయలను దరఖాస్తుతో పాటు పంపించాలి.

తేళ్ళపల్లి

కొత్తగూడెంలో ఆయుర్వేద ఆస్పత్రులు

మహాశయా,

కొత్తగూడెం కాలరీస్‌లో ఇటీవల ప్రారంభించినఆయుర్వేదఆస్పత్రిలో రోజుకు 160 మంది వైద్య సహాయం పొందుతున్నారు. కంపెనీ ఆస్పత్రి మందుల కంటే ఈ ఆయుర్వేద మందులవల్ల, కొంత లాభము కల్గుతున్నదని మందువాడే రోగులు సంతోషిస్తున్నారు. కాని ఈ బస్తీ చాల పెద్దదగుటవల్ల, ఆస్పత్రికి మందుకు వచ్చిన రోగులు కొందరు మందు దొరకక ఇంటికివెళ్ళుచున్నారు. ఇటువంటిఆస్పత్రులు అధనంగా కొత్తగూడెంలోను, ఇల్లెందు కాలరీలోను, చెల్లంపల్లిలోను తెరవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు,
గాదం బాబయ్య.

కాపలిలో పొట్టి శ్రీరాములు విగ్రహం

మహాశయా,

అమరజీవి పొట్టి శ్రీరాములుగారి జ్ఞాపకార్థం నెల్లూరుజిల్లా కావలి పట్టణంలో ట్రంకురోడ్డు కూడలిలో ఒక విగ్రహాన్ని స్థాపించి వున్నారు. కాని ఆవిగ్రహానికి సరియైన కట్టు బాట్లులేక ఎండకు వానకు తడిసిపోతున్నది. పంచాయితీబోర్డువారు ఈ విషయం తమ దృష్టికి తీసికొని ఆవిగ్రహం వైభవాన ఒక మంటపాన్ని కట్టించాలని, పురప్రముఖులు, పంచాయితీసభ్యులు రాజకీయ విభేదాలు మరచి ఇందుకు తగు కృషి చేయాలని ప్రార్థిస్తున్నాను.

ఇట్లు,
ఆసాల వెంకటేశ్వర్లు, కావలి.

గుంటూరుజిల్లాలో సెకండరీబీచర్ల ఇక్కట్లు

మహాశయా,

గుంటూరు జిల్లాబోర్డువారు 1952 ఆగస్టులోగాయతు సెక్షనుకొక సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుని నియమించు పద్ధతిని రద్దుచరచి సెక్షనుల సంఖ్యకు ఒకరు తగ్గునట్లు ఏర్పాటుచేసి వంద మందికైనా సెకండరీగ్రేడు ఉపాధ్యాయులను తొలగించి యున్నారు. ఇట్లు తొలగించబడినవారు 1, 2, 3, 4 ఇంక్రిమెంట్లుకూడా లాగడ అనుభవించి యున్నారు. మధ్య మధ్య ఏర్పడిన అవసరమును బట్టి తొలగింపబడినవారికి వృత్తి కల్పించువరుకు లాగడ అనుభవించుచున్న ఇంక్రిమెంట్లతో కలిపి స్కేలు నిర్ణయింపక కేవలం క్రొత్తగా పనిలో ప్రవేశించువారికి నిర్ణయమైన 45 రూపాయల స్కేలులో నే పని కల్పించుచున్నారు. ఇది కేవలము అన్యాయము. ఈ సందర్భంలో ప్రభుత్వము వారు తగిన చర్య తీసుకొని, వృత్తి కల్పించబడు ఉపాధ్యాయులకు లాగడ చేసిన సర్వీసు ననుసరించి రావలసిన ఇంక్రిమెంట్లతో స్కేలు నిర్ణయించి పని కల్పింపజేయవలెను. సెక్షనుకొక ఉపాధ్యాయుని నియమించునట్లు చేయవలెను.

ఇట్లు,
కె. వెంకటేశ్వర్లు, దుగ్గిరాల.

భట్టిప్రోలు పంచాయితీ ఎన్నికలలో జాప్యం

మహాశయా,

రేపల్లె తాలూకా భట్టిప్రోలు పంచాయితీ ఎన్నికలు 1956 అక్టోబరులో జరుపుతామని ప్రభుత్వం ప్రకటించింది. కాని నానుసేసర్లు పూర్తి అయిన వారంలో ప్రస్తుతం కొందరు హైకోర్టులో రిట్ ప్రయోగించాము. ఎన్నికలు ఆగిపోయాయి. అయితే నాటినుండి నేటివరకు స్పష్టంగా ఏమీ తెలియజేయకపోవడం వలన ప్రజలు తీవ్ర అసంతృప్తితో వున్నారు. ఎన్నికలు ఎప్పుడు జరుపుతారో తెలియజేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాము.

ఇట్లు,
ఎం. మయిజుద్దీన్, భట్టిప్రోలు.

ఎయిడెడ్ స్కూళ్లలో జిరిమానా పద్ధతి

గుంటూరు, మార్చి 31

ఉపాధ్యాయులకు జరిమానాలు విధించడం వృత్తిగౌరవానికి భంగకరమని ఆ పద్ధతిని 1956 లో బోర్డు స్కూళ్ళలో ఎత్తివేశారు. కాబట్టి ఎయిడెడ్ స్కూళ్ళలో కూడ ఈ పద్ధతిని ఎత్తివేయాలని గుంటూరుజిల్లా ప్రాథమిక ఉపాధ్యాయసమితి సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశం నిన్నటిరోజు గుంటూరులో శ్రీదేశరాజు సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగింది.

బజారు ధరలు

విజయవాడ, ఏప్రిల్ 2

[మధ్యాహ్నం గం॥ 1 వరకు]

బంగారం ధరలు

మేలిమి : పాట్లా	రు.	112 8 0
మూస		111 4 0
సవరను		74 0 0
కెండి : 100 తులములు		194 0 0
1 తులము		2 0 0

ధాన్యం ధరలు

24 నెంబరు (కొత్తని)	రు.	26 4 0
వంకసన్నాలు		23 8 0
12 నెంబరు		23 0 0
ఆత్కు-ట్లు		22 10 0
మనుము		22 8 0
కొడామణి		22 0 0

బియ్యం ధరలు

24 నెంబరు (కొత్తని)	రు.	60 0 0
వంకసన్నాలు		54 0 0
12 నెంబరు		52 8 0
ఆత్కు-ట్లు		52 0 0
కుసుమ		51 8 0
కొడామణి		51 0 0

అపరాల ధరలు

మినుములు 240 పౌ॥	రు.	49 0 0
కందులు		85/- 86 0 0
నల్లవెనలు(మూగాణి)		50 0 0
పచ్చవెనలు 280 పౌ॥		49 0 0
పచ్చవెనలు (మెట్టవి)		48 0 0
వెనగలు (దేశవాళీ)		36 4 0
,, (పంచాలు)		33 0
ధనియాలు 20 కుంచాలు		20/- 21
ఉలవలు		36 0
ఆముదాలు		41 8
పంచదార (ఉయ్యూరు)		107 8 0
కొబ్బరినూనె డబ్బా		38 4 0
కొబ్బరి మణుగు	రు	0 0 6 12 0
బెల్లం ,,		2 12 0 4 6 0
మిర్చి ,,		14 0 0 17 0 0
నీరుల్లి ,,		1 2 0 1 6 0
చింతపండు ,,		8 12 0 5 0 0
నువ్వులనూనె ,,		32 8 0
వేరుశనగ పప్పు 177 పౌ॥		56 4 0 57 0 0
,, నూనె మణుగు		15 4 0
కోక్ 160 పౌనులు		16 8 0
కొబ్బరికాయలు 1000		164 0 0
సంనులు 100		102 12 0

ఫొక్యస్తు ఏప్రిల్ వాయిదా 94 8 0

బస్‌సరవాణా జాతీయకరణను త్వరితంగా విస్తరింపచేయాలి

ఆంధ్రప్రదేశ్ రోడ్‌ట్రాన్స్‌పోర్ట్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ మద్దుం సూచన

విజయవాడ, ఏప్రిల్ 1

బస్ రవాణా జాతీయకరణను ఎట్టి పరిస్థితులలోనూ వాయిదా వేయకుండా త్వరితగతిని విస్తరింప చేయాలని ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ మద్దుం మొహియుద్దీన్ తమ సంఘ స్థానిక శాఖకు నేడు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

బస్ రవాణాను జాతీయంచేసిన సందర్భంలో నేడిక్కడకు వచ్చిన రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ అధికారులు కూడా ప్రత్యేకావసరం పై ఈ ప్రాంతంభోగినవారికి హాజరయ్యారు.

సభకు వచ్చినవారిలో కార్పొరేషన్ జనరల్ మేనేజరు శ్రీ గురుప్రసాద్, చీఫ్ మెకానికల్ ఇంజనీరు శ్రీ ఎమ్. ఆర్. భాటి, ఆపరేటింగ్ సూపరింటెండెంటు శ్రీ కంఠట్టా, పురపాలకసంఘాధ్యక్షులు డాక్టరు దక్షిణామూర్తి, డాక్టరు తెన్నేటి వెంకటసుబ్బారావు, పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ టి. వెంకటేశ్వరరావు ఇతర కార్మిక సంఘాలకు చెందిన అనేకమంది ప్రముఖులు ఉన్నారు.

శ్రీ మొహియుద్దీన్ ప్రారంభోపన్యాసమిస్తూ జాతీయకరణ - విస్తరణ తమ సంఘానికి ఒక ధ్రువ విజయమన్నారు. అంతకన్న ఘనవిజయం దాదాపుగా పనివానినందర్నీ కార్పొరేషన్ వారు తీసుకుని ఉద్యోగాలు ఇవ్వడమన్నారు. మిగిలివున్న పదోద్రి మంది పనివారో వుంటే వారికికూడా పాధ్యమైనంత త్వరలో ఉద్యోగాలు ఇవ్వవలసిందిగా అధికారుల్ని కోరారు. కార్మికులను తీసుకోవడంలో కొన్ని అన్యాయాలు జరిగాయనీ, అర్హులైనవారిని వదలిపెట్టి అనర్హులైనవారిని కొందరిని తీసుకున్నారనీ, ఈ విషయమై తాము అధికారులకు తెలియజేశామనీ అన్నారు. సంప్రతింపులద్వారా ఈ వివాదం పరిష్కారం కాగలదని ఆశిస్తున్నట్లు తెలియజేశారు.

"ఆంధ్ర ప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ అధికారులు జాతీయకరణ విషయంలో తగుశ్రద్ధ తీసుకున్నందుకు వారిని అభినందిస్తున్నాను. అధికారుల బస్‌ల రవాణాను త్వర త్వరగా జాతీయం చేయాలి. వ్యైయిసేటు ఆపరేటర్లను ఒత్తిడి ఏవైనావుత్తే లాంగకూడదు" అన్నారు.

పనివారిని గురించి చెప్తూ వారు ఇదివరలోలాగ కాకుండా ప్రజాసేవకులుగా పనిచేయాలనీ, ప్రస్తుతం కీతాల్సక్కి-ఖ్యుత్పన్న మిగిలిన పోరాట్యాల్నీ వారికి ఉంటాయనీ, అవికూడా త్వరలోనే సవ్యంగా పరిష్కరించబడగలదనీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేటు రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌వారు తీసుకుని ఉద్యోగాలు ఇవ్వడమన్నారు. మిగిలివున్న పదోద్రి మంది పనివారో వుంటే వారికికూడా పాధ్యమైనంత త్వరలో ఉద్యోగాలు ఇవ్వవలసిందిగా అధికారుల్ని కోరారు. కార్మికులను తీసుకోవడంలో కొన్ని అన్యాయాలు జరిగాయనీ, అర్హులైనవారిని వదలిపెట్టి అనర్హులైనవారిని కొందరిని తీసుకున్నారనీ, ఈ విషయమై తాము అధికారులకు తెలియజేశామనీ అన్నారు. సంప్రతింపులద్వారా ఈ వివాదం పరిష్కారం కాగలదని ఆశిస్తున్నట్లు తెలియజేశారు.

"ఆంధ్ర ప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ అధికారులు జాతీయకరణ విషయంలో తగుశ్రద్ధ తీసుకున్నందుకు వారిని అభినందిస్తున్నాను. అధికారుల బస్‌ల రవాణాను త్వర త్వరగా జాతీయం చేయాలి. వ్యైయిసేటు ఆపరేటర్లను ఒత్తిడి ఏవైనావుత్తే లాంగకూడదు" అన్నారు.

పనివారిని గురించి చెప్తూ వారు ఇదివరలోలాగ కాకుండా ప్రజాసేవకులుగా పనిచేయాలనీ, ప్రస్తుతం కీతాల్సక్కి-ఖ్యుత్పన్న మిగిలిన పోరాట్యాల్నీ వారికి ఉంటాయనీ, అవికూడా త్వరలోనే సవ్యంగా పరిష్కరించబడగలదనీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేటు రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌వారు తీసుకుని ఉద్యోగాలు ఇవ్వడమన్నారు. మిగిలివున్న పదోద్రి మంది పనివారో వుంటే వారికికూడా పాధ్యమైనంత త్వరలో ఉద్యోగాలు ఇవ్వవలసిందిగా అధికారుల్ని కోరారు. కార్మికులను తీసుకోవడంలో కొన్ని అన్యాయాలు జరిగాయనీ, అర్హులైనవారిని వదలిపెట్టి అనర్హులైనవారిని కొందరిని తీసుకున్నారనీ, ఈ విషయమై తాము అధికారులకు తెలియజేశామనీ అన్నారు. సంప్రతింపులద్వారా ఈ వివాదం పరిష్కారం కాగలదని ఆశిస్తున్నట్లు తెలియజేశారు.

బస్సుయజమానుల విఫలయత్నం

నిరసన ప్రదర్శన విషయంలో

విజయవాడ, ఏప్రిల్ 1

బస్ జాతీయకరణకు నిరసనగా కృష్ణాజిల్లా బస్సు యజమానుల సంఘం వారు నేడు అన్ని రూట్లలోనూ సమ్మె చేయాలని నిశ్చయించారు. అయితే యీ సమ్మె అంతగా జయప్రదం కాలేదు. విజయవాడలోని సిటీ బస్సులు అన్నీ మామూలుగానే తిరిగినయి. పోతే అవనిగడ్డ - విజయవాడ, కోలవెన్ను, నూజివీడు, విజయవాడ, తోట్లవల్లూరు, గుడివాడ తదితర కొన్ని రూట్లమీద బస్సులు యథావిధిగా తిరిగినవి.

సోవియట్ కొత్త మంత్రిపర్గం

పెద్దగా మార్పులేమీలేవు

మాస్కో, మార్చి 31

సోవియట్ ప్రధాని నికిటా క్రుష్చేవ్ తన మూతన మంత్రిపర్గ సభ్యుల పేర్లను నేడు సుప్రీమ్ సోవియట్ ఉభయసభల సంయుక్త సమావేశంలో ప్రకటించారు.

మికోయాన్, ఫ్రోల్ కొజ్లోవ్‌లు ప్రధాను డిప్యూటీ ప్రధాన మంత్రులుగా నియమించబడ్డారు.

క్రెందటిమంత్రివర్గానికి, యీమంత్రి వర్గానికి పెద్దగా భేదాలేమీలేవు.

ఆండ్రీ గ్రోమీకో విదేశాంగ మంత్రిగానే వుంటారు.

మాల్షల్ మాలినోవ్‌స్కీ తిరిగి రక్షణమంత్రిగానియమించబడ్డారు. అలాగే యస్. ఇ. దుడురోవ్ అంతరంగిక వ్యవహారాల మంత్రిగాను, ఎ. జ. జ్వెరేవ్ ఆర్థిక మంత్రిగానూ తిరిగి నియమించబడ్డారు.

మాజీ ప్రధానమంత్రి నికోలాయ్ బుల్గానిన్ సోవియట్ స్టేట్ బ్యాంకు అధ్యక్షుడుగా నియమించబడ్డారు.

ఇంతకుముందు స్టేట్ బ్యాంకు అధ్యక్షుడుగా వి. యస్. పోపోవ్ వుండేవారు.

బుల్గానిన్ మంత్రివర్గంలో వున్న 19 మంది మంత్రులు తిరిగి తమ పాత పదవుల్లోనే నియమించబడ్డారు.

స్టేట్ బ్యాంకు అధ్యక్ష పదవిని బుల్గానిన్ ప్రధాని కాకముందు చాలాకాలం నిర్వహించారు.

పడవ ప్రమాదంలో 20 మంది మృతి

లక్నో, ఏప్రిల్ 1

పడవ శక్తికి మించి 42 మంది ప్రయాణీకులు పడవలో ఎక్కడంతో అందులో 20 మంది నిన్న చాగ్రా నదిలో పడిమునిగిపోయినట్లు పోలీసుకి తెలియవచ్చిన వార్తలు తెలుపుతున్నాయి. మునిగి పోయిన వారిలో ఐదుగురు దొరికారు.

నూనెధరలు తగ్గించడానికి విదేశ కంపెనీల తిరస్కృతి

యింతవరకు చేసిన యత్నాలు విఫలమైనట్లు నూనె, గనులు శాఖామంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

నూనెధరలు తగ్గించడానికి విదేశకంపెనీలతో జరుపుతున్న సంప్రదింపులు సంతృప్తికరంగా లేవనీ, ఈ విషయంలో తాను ఇంతవరకు చేసిన ప్రయత్నాలు విఫలమైనాయనీ నూనె, గనులు శాఖామంత్రి శ్రీ కె. డి. మాళవీయ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

నూనెల ధరల తగ్గింపు కోసం ప్రభుత్వం తన ప్రయత్నాలను విరువదనీ, అందుకు ఇంకా కృతనిశ్చయంతో యత్నిస్తుందని శ్రీ మాళవీయ అన్నారు.

ఈ నూనెధరల విషయంలో తమ ప్రతిపాదనలేమిటో తెలియజేయవలసిందిగా తాను కంపెనీలకు తెలియజేశామనీ కాని వారినుండి సమాధానం రాలేదనీ ఆయన చెప్పాడిం చారు.

గనులు, ఊక్కు, ఇంగువాలశాఖ పద్దులపై జరిగిన చర్చ మధ్యలో శ్రీ మాళవీయ మాట్లాడుతూ తానీ విషయంలో చాలా ఆశాభంగం పొందానని అన్నారు.

అన్ని పక్షాలకు చెందిన సభ్యులు నూనెధరలను తగ్గించాలని కోరారు.

శ్రీ మాళవీయ తన ప్రసంగంలో 1961 ఆఖరుకు గౌహతి, బరౌనీ నూనె శుద్ధి కేంద్రాలు సుమారు 80 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్ శుద్ధి పరచగలవని అన్నారు. గౌహతిలోని నూనెశుద్ధి కర్మాగారం 10 లక్షల టన్నులను బరౌనీ 20 లక్షల టన్నులను శుద్ధిపరచగలవన్నారు.

గౌహతీకేంద్రాన్ని కేవసనాయిలు డిపో ఆయిల్ తయారీ కేంద్రంగా తయారుచేసి దలిచామని అన్నారు. మహారాష్ట్రలోగాని స్థాపించదలచిన నూనె కంపెనీ పూనాకే పోగుతోం దన్నారు. వచ్చే పది సంవత్సరాలలోను మరో రెండు మూడు కర్మాగాయిల్ ఉత్పత్తి కేంద్రాలు స్థాపించబడవచ్చు నన్నారు. అయినప్పటికి బిడేశాలమండి కిరసనాయిలు దిగుమతిని తగ్గించలేమన్నారు. కిరసనాయిలు ధరను తగ్గించడానికి అనువుగా దిగుమతి సుంకాల విధానాన్ని ఎంతవరకు సవరించవీలవుతుందో పరిశీలించుచున్నామని అన్నారు. పల్లెటూళ్ళలో కిరసనాయిలు బదులు మైనపు వస్తువులను వాడుకొనే అలవాటును ప్రోత్సహించే విషయం కూడా ఆలోచిస్తున్నామని అన్నారు.

గౌహతి నూనెశుద్ధి కర్మాగారం నుండి మూడు లక్షల టన్నుల మైనం తయారవుతుందన్నారు. 1964 నాటికి 80 లక్షల టన్నుల క్రూడ్‌ఆయిల్ తయారుచేయాలని తాము ఆశించుచున్నట్లు తెల్పారు.

కాశ్మీర్‌లో విధ్వంసకుల చర్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

జమ్ము-పఠాన్‌కోట రోడ్డు సమీపంలో మార్చి 24 వ తేదీన రెండు క్రేలింళ్ళు సంభవించాయనీ, కాని అందువల్ల నష్టం సంభవించలేదనీ ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో తెలియజేశారు. రోడ్డును పేల్చివేసే యత్నం మేమో ఆసాదుదయం జరగలేదన్నారు.

శ్రీ ఎ.ఎన్. మైత్రా ఈ ప్రేలుళ్ళ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. శ్రీ మైత్రా మాట్లాడుతూ ఇంజనీర్ ఒకటి ఒక విద్యుచ్ఛక్తి ట్రాన్స్‌ఫార్మర్‌ను పేల్చివేయడానికి ఉద్దేశించబడవచ్చునని అన్నారు. మరొక క్రేలుడు యిరోడ్డుకు రెండు మైళ్ళ దూరంలో జరిగిందన్నారు.

కుష్రూ రానని సరిహద్దుపెట్రోల్ నింపుకుంటున్న పాకిస్తాన్ సైనికులు యిలిక్‌గుజరీ గ్రామం పై పుగా కాల్పులు సాగించారు.

సోషలిస్టు సమాజంలో కార్మికుని పాత్ర

శ్రీ సంజీవరెడ్డి ఉపన్యాసం

తిరువనంతపురం, ఏప్రిల్ 1

సోషలిస్టు సమాజంలో కార్మికునికి పరిశ్రమ నిర్వహణలో సముచిత స్థానం ఇవ్వాలి. ఈ విషయంలో ప్రైవేటురంగంలో కంటె పబ్లిక్ రంగంలో కూడా పరిశ్రమ నిర్వహణలో కార్మికుని భాగస్వామ్యాన్ని క్రియాత్మకంగా గుర్తించక తప్పదు అని కేరళ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ తిరువనంతపురంలో ఇటీవల నిర్మించిన సెంట్రల్ స్టాఫ్ కాన్సిలును ప్రారంభిస్తూ చెప్పారు.

ప్రభుత్వ రవాణాశాఖలో స్టాఫ్ కాన్సిలు నిర్మాణం ఒక కొత్త ప్రయోగవచర్య. ఈ ప్రయోగం నిశ్చయఫలం కావాలని ఆశిస్తున్నాం. కార్మికునికి ఉత్పత్తిలోనూ దాని ఏర్పాట్లలోనూ భాగస్వామ్యం వున్న సోషలిస్టు సమాజంలో పరిశ్రమ నిర్వహణలోనూ, పంపిణీలోనూ కూడా కార్మికునికి పాత్ర వుండాలి. కార్మికుడు తన అభిప్రాయాన్ని స్టాఫ్ కాన్సిలుద్వారా కాని మరోదానిద్వారా కాని ప్రకటిస్తాడు. అని ఆయన అన్నారు.

సోషలిస్టుసమాజంలో కార్మికుల బాధ్యతలను ఆయన గుర్తుకు తెచ్చారు. పని పరిస్థితులను మెరుగుచేయాలనే కోరిక్కలతో పాటు కార్మికులు ఉత్పత్తినికూడా పెంచాలి. పరిశ్రమ పామర్థ్యాన్ని పెంపొందించాలి. ఈ ఆశయసాధనకు స్టాఫ్ కాన్సిలు చక్కగా ఉపకరించగలదు అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. సమావేశానికి స్పీకర్ శ్రీ శంకరనారాయణతంపి అధ్యక్షత వహించారు.

కేరళ సమస్యలు

ఇతరరాష్ట్రాల సమస్యలకన్న భిన్నంకావని కేరళగవర్నర్

మంగుళూరు, ఏప్రిల్ 1

కేరళ రాష్ట్రపు సమస్యలు ఇతర రాష్ట్రాల సమస్యలకన్నా భిన్నమైనవేమీకావు. ఇతర రాష్ట్రాలలోలాగే కేరళలోకూడా దారిద్ర్యం, దైన్యం, అజ్ఞానం ఆసేవి వున్నాయి. ఊన్న భేదంఅల్లా ఒక్కటే. అది ఈ సమస్యల పరిష్కారమార్గం అని కేరళ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు మంగళూరు మునిసిపాలిటీ వారిచ్చిన సన్మానానికి జవాబిస్తూ చెప్పారు.

మునిసిపాలిటీవారు తమ స్వాగత పత్రంలో కేరళను సమస్యల రాష్ట్రంగా చిత్రించారు.

దానికి గవర్నరు రామకృష్ణారావు గారుజవాబిస్తూ తానుగవర్నరుపదవిని స్వీకరించేముందు కొన్నిభయసందేహాలుండేవనీ, కాని తీరా అక్కడికివెళ్ళి చూసిన తర్వాత దానికి ఇతర రాష్ట్రాలకు భేదం కనిపించలేదనీ చెప్పారు.

చర్ల గూడెం హత్యోదంతం

ముద్దాయిల విడుదల

హైద్రాబాదు, ఏప్రిల్ 1

వలుగుర్ని ఒకేసారి చంపినట్టి చర్లగూడెం హత్యకేసు సందర్భంలో ముద్దాయిలు ఆయుగుర్ని నిన్న హైద్రాబాదు సెషన్సుజడ్జి విడిచిపెట్టారు. ఈ మహాదారుణ హత్యాకాండకు కారకులైనవారిని శిక్షించకుండా విడిచిపెట్టడం చాలా విచారకరం. అయినా కేసు పరిస్థితులను బట్టి చూస్తే ఆంతకన్న గత్యంతరంలేదు. అని న్యాయమూర్తి తమ తీర్పులో పేర్కొన్నారు.

1956 ఆగస్టు 27 న పీతాంబరరెడ్డి అనే ఒక భూస్వామిని గర్భవతి అయిన అతని భార్యని, ఇద్దరుపిల్లల్ని దారుణంగా హత్యచేశారన్న విషయం పాతకులకు విదితమే.

బెంగాల్ అసెంబ్లీలో మరల అల్లరి

కాంగ్రెసు సభ్యులను అదుపులో పెట్టడం పాధ్యంకాక స్పీకర్ శాసనసభనే వాయిదావేసి వెళ్లిన వైనం

కలకత్తా, మార్చి 31

పశ్చిమబంగాల్ శాసనసభలో నేడు విపరీతమైన గందరగోళం జరిగిన కారణంగా స్పీకర్ శ్రీశంకర్ దాస్ బెనర్జీ శాసనసభాసమావేశాన్ని కాలనిర్ణయం లేకుండా వాయిదా వేశారు.

శాంతంగా వుండవలసిందంటూ స్పీకర్ పదే పదే విజ్ఞప్తిచేసినా లాభంలేకపోయింది.

శాసనసభా కార్యక్రమం గందరగోళంగా జరగడం యిది మూడోసారి.

ఈనెల 27 వ తేదీన మంత్రివర్గంపై ప్రతిపాదించబడిన విశ్వాస రాహిత్య తీర్మానంపై చర్చ జరిగి నప్పటికూడా ఇలాగే గందరగోళం జరిగింది. ముఖ్యమంత్రి చర్చకు జవాబు ముగించకముందే కూర్చొని వలసినచ్చింది.

ముఖ్యమంత్రి కూర్చున్న తరువాత ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసు ప్రసంగించడానికి నిలబడగానే ఆయన మాటలు వినబడకుండా చేయడానికి కాంగ్రెసు సభ్యులు గల్లంతు చేశారు. ఆరోజు రాత్రి 11-30 గంటలకు శాసనసభ సమావేశాన్ని ముగించుకుతీర్మానం మూజువాణీఓటుతో వీగిపోయిందని స్పీకర్ ప్రకటించారు.

శాసనసభ మరల మరునాడు అంటే 28 వ తేదీన సమావేశమైనప్పటు ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసు మాట్లాడటానికి లేవగానే కాంగ్రెసుసభ్యులు వినడానికి నిరాకరిస్తూ గందరగోళం చేయడం ప్రారంభించారు. ఒక అరగంటసేపు గందరగోళం మధ్య వాగ్వివాదం జరిగిన తరువాత స్పీకర్ సమావేశాన్ని వాయిదా వేశారు.

మరల ఈవేళకూడా శ్రీ జ్యోతి బాసు లేవగానే కాంగ్రెసుసభ్యులు ఆల్లరి ప్రారంభించారు.

శాసనసభ్యులైజ్‌ను అంగీకరించింది. ఇంకా కొన్ని ప్రభుత్వ బిల్లులను ఆమోదించ వలసివుంది.

ఈ వేళ స్పీకర్ శాసనసభకువచ్చి తన కుర్చీలో కూర్చొనగానే ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసు, కాంగ్రెసు సభ్యుడు శ్రీ సేపాత్ రాయ్ యిద్దరూ నిలబడ్డారు. తాము చెప్పవలసిన విషయాలు కొన్ని వున్నాయని అనుమతినివ్వవలసిందిగా చాలుకోరారు.

జ్యోతిబాసుపై తన దృష్టి పడిందనీ, కాబట్టి ఆయన మొదటిసారిగా అనుమతినిస్తున్నానని స్పీకర్ అన్నారు.

జ్యోతిబాసు సభలో జరుగుతోన్న దుశ్చర్యలను ఖండించి ఇలా అన్నారు:

స్కూలు పంతులువలే మాకు పాఠం చెప్పడం మాని ఎవరేల కాంగ్రెసు సభ్యులు చేస్తున్న ఆల్లరిని మానమని కోరుతున్నాను. ముందు వాయ ఆల్లరిచేయకుండా మీరుచర్యలు తీసుకోవాలని నా విజ్ఞప్తి.

శ్రీ జ్యోతిబాసు అన్నమాటలకు స్పీకర్ అభ్యంతరం చెప్పారు. దానిపై ఆయనకూ పలుపురు ప్రతిపక్ష సభ్యులకూ కొంతసేపు వాగ్వివాదం జరిగింది. ఆతరువాత పది నిముషాల పాటు స్పీకరు సభను వాయిదా వేశారు.

విరామం ముగిసిన తరువాత మరల శాసనసభ సమావేశం ప్రారంభం కాగానే స్పీకర్ మాట్లాడుతూ, తాను చెప్పేదాని సభ్యులు ప్రశాంతంగా వినాలని కోరారు. అసలు శాసనసభా సమావేశం పూర్తికాకపోస్తున్నది గాబట్టి సభ్యులు శాంతియుతంగా సభాకార్యక్రమంలో పాల్గొనడానికి నిర్ణయించాలని అలా కానిపక్షంలో సభను కాసేపు నిర్ణయం లేకుండా వాయిదా వేయడలచా నన్నారు.

శ్రీ బి. జయసింగ్ సహా, మరికొంతి మంది కాంగ్రెసు సభ్యులు లేచి స్పీకర్‌ను స్కూలుపంతులుగా పోల్చినందుకు శ్రీ జ్యోతిబాసు ఉపసంహరణ చెప్పవలసిందిగా డిమాండ్ చేశారు. దానితో మరల కాంగ్రెసు ప్రతిపక్షాల మధ్య వాగ్వివాదం ఆల్లరి ప్రారంభమైంది.

ఇంక దానిపై స్పీకర్ ఏమీ చేయలేక సభను వాయిదావేసి వెళ్లిపోయారు.

అభివృద్ధి నిరోధకుల ఆటు కట్టించడానికి దేశభక్తులందరు సహకరించాలి

కేరళ కమ్యూనిస్టుకమిటీ విజ్ఞప్తి

తిరువనంతపురం, ఏప్రిల్ 1

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికను అయిదు సంవత్సరాలకాలంలోను జయప్రదంగా అమలు బరుపగలదనీ, రాష్ట్రి సర్వతోముఖాభివృద్ధిని సాధించ గలదనీ, కేరళరాష్ట్రి కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ నేడు ప్రకటించింది. దేశభక్తులందరు అభివృద్ధికర సంస్కరణలను బలపర్చాలని విజ్ఞప్తి చేసింది.

ప్రకటనలో ఈవిధంగా తెలియజేసింది.

"కమ్యూనిస్టుపార్టీ, కమ్యూనిస్టు ప్రభుత్వం గత సంవత్సర కాలంలో ప్రజాభిమానాన్ని అంతకంతకు ఎక్కువగాచూరగొనగల్గినాయికొద్దిరోజుల్లో జరుగనున్న రెండు ఉపఎన్నికలలోను దిగ్విజయంపొంది శాసన సభలోను, బయటాకూడా ఇంకా బలోపేతంగా తయారు కాగలమనే దృఢవిశ్వాసం కేరళ కమ్యూనిస్టుపార్టీయుంది.

ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీకి, స్వల్పమైనదే అయినప్పటికి అధిక సంఖ్యాకబలం లభించింది. ప్రభుత్వం ఏర్పరచగల్గింది. యితర పక్షాలలోవుండే అంతర్గత కలహాలు, అధికారంకోసం ప్రాకులాట కమ్యూనిస్టుపార్టీలో లేవు. అందుచేతనే రాష్ట్రంలోయితరపక్షాలలోవలెకాక, కమ్యూనిస్టుపార్టీకున్న అఖండ సంఖ్యాబలం సుస్థిరంగాను ఐక్యతతోను ఉండగలిగిందని పార్టీ సగర్వంగా చెప్పుకోగల్గుతున్నది.

కమ్యూనిస్టుపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో శాంతి భద్రతలు లేకుండా పోయాయన్న ఆరోపణ, కమ్యూనిస్టుపార్టీ స్వంత సైన్యం తయారుచేసుకుంటుందన్న ఆరోపణ కేవలం అసత్యమైనట్టివి. కాని కొన్ని ప్రాంతాలలో కొందరు పనిగట్టుకొని శాంతిభద్రతలకు ముప్పు లేకుండా ప్రయత్నిస్తున్న మాట నిజం. కొన్ని స్వార్థపూరిత పక్షాలు సాయుధదళాలను నిర్మించడానికి ప్రబల ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ దళాలద్వారా హింసాకాండ, దోపిడీలు, హత్యలు సాగించడానికి చూస్తున్నారు. దీనికంతకు కారణం రాష్ట్రంలోని భూస్వామ్య, ధనాఢ్యవర్గాలదే అనడంలో ఎట్టి సందేహం లేదు. ప్రభుత్వం అమలు జరుపుతున్న వివిధ సంస్కరణలవల్ల యీ వర్గాలకు కష్టిడంలేదు. ఈ వర్గాల ఏజంట్లే నేడు పనిగట్టుకొని ఆల్ల కల్లోలాలు లేపుతురావాలని, శాంతియుత ప్రజా జీవితాన్ని అందరగోళ పరచాలనీ చూస్తున్నారు. అంతుకు చట్టవిరుద్ధమైన కృత్యాలకు, జూజ్జ్యాలకు దిగుతున్నారు.

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన నడుస్తున్న కేరళ ప్రభుత్వం ఇటువంటి దురభిసంధులకు, లాంఛనాలకు పాటు స్పీకరు సభను వాయిదా వేశారు.

విరామం ముగిసిన తరువాత మరల శాసనసభ సమావేశం ప్రారంభం కాగానే స్పీకర్ మాట్లాడుతూ, తాను చెప్పేదాని సభ్యులు ప్రశాంతంగా వినాలని కోరారు. అసలు శాసనసభా సమావేశం పూర్తికాకపోస్తున్నది గాబట్టి సభ్యులు శాంతియుతంగా సభాకార్యక్రమంలో పాల్గొనడానికి నిర్ణయించాలని అలా కానిపక్షంలో సభను కాసేపు నిర్ణయం లేకుండా వాయిదా వేయడలచానన్నారు.

శ్రీ బి. జయసింగ్ సహా, మరికొంతి మంది కాంగ్రెసు సభ్యులు లేచి స్పీకర్‌ను స్కూలుపంతులుగా పోల్చినందుకు శ్రీ జ్యోతిబాసు ఉపసంహరణ చెప్పవలసిందిగా డిమాండ్ చేశారు. దానితో మరల కాంగ్రెసు ప్రతిపక్షాల మధ్య వాగ్వివాదం ఆల్లరి ప్రారంభమైంది.

ఇంక దానిపై స్పీకర్ ఏమీ చేయలేక సభను వాయిదావేసి వెళ్లిపోయారు.

పెండరు నోటీసు

ఈ దిగువ నమోదు పరచిన పనులకు టీలు వేయబడిన పెండర్లు 10-4-58 తేదీ సాయంత్రం 4 గంటలవరకు పంచాయితీ ప్రసిడెంటుగారి పంచాయితీ కార్యాలయమందు తీసుకోబడును. రాబడిన పెండర్లు హాజరు కాబడిన పెండరుదారుల సమక్షంలో ఆదివసము సాయం 4-30 గంటలకు తెలియబడును. ఇతర వివరములు పంచాయితీ కార్యాలయము పని వేయు కాలములో తెలుసుకోవచ్చును.

1. వీరమాచనేనివారి వీధి మట్టి రోడ్డు తోలకం - రు. 225/-;
2. రుద్రవరం చెరువు మరమ్మత్తు (త్రవ్వకం) - రు. 2000/-;
3. రుద్రవరం మట్టి రోడ్డు రు. 900/-;
4. రుద్రవరం మాలపల్లిరోడ్డుకు కల్వట్టు - రు. 220/-;
5. కరణంగారి రోడ్డు మట్టి తోలకం - రు. 890/-;
6. మైనేనివారి వీధి మట్టిరోడ్డు రు. 840/- లు.

ఇట్లు,
(సం.) దాసి బ్రహ్మయ్య,
[ప్రెసిడెంటు]
చాట్రగడ్డ పంచాయితీ- రుద్రవరం,
(నెల్లూరు పోస్టు)

గమనిక

బ్రిటిష్ పెయింట్స్ (ఇండియా) లిమిటెడ్, విజయవాడ ఆఫీస్ 15-4-58 నుండి హైదరాబాద్‌కు మార్చుతున్నందున అంతేది నుండి ఉత్తర ప్రత్యుత్తరములు, ఆర్డర్లు యీ క్రింది అడ్రస్‌కు పంపవలసిందిగా మా ఖాతాదారులను కోరుతున్నాము.

బ్రిటిష్ పెయింట్స్ (ఇండియా) లిమిటెడ్,
పోస్టుబాక్సు నెం. 6 - హైదరాబాద్ - 4.

సంపాదకవర్గం: మచ్చుపూరి చంద్రశేఖరరావు (అధ్యక్షుడు); కాట్రగడ్డ రాజగోపాలరావు, పీఎంఆర్ అలరాయుడు గారి - ఎడిటర్, ప్రింటర్ & పబ్లిషర్: విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ -2.